


# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY



ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
అధ్యక్షులు ఆవుల విజయభాస్కర రెడ్డి అడ్వకేట్ B.A.LL.B
ఆళ్లగడ్డ
9440232308,9494498787



PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శుక్రవారం 19 నవంబరు 2021 సంపుటి : 03 సంచిక : 91 పేజీలు : 4 వెల : రూ 3-00


# రాజకీయాలకు తావులేకుండా సంక్షేమ పథకాల అమలు



అమరావతి నవంబ్బర్ 18 రాజకీయాలకు తావులేకుండా సంక్షేమ పథకాలను అమలుచేస్తున్న ప్రభుత్వం మనదని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో మహిళా సాధికారతపై చర్చలో భాగంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. జగనన్న విద్యాదీవెన ద్వారా 18లక్షల 81వేల మందికి రూ.5,573కోట్లు చెల్లించాం. వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం ద్వారా 30లక్షల 16వేల మందికి మేలు కలుగుతోంది. 77 గిరిజన ప్రాంతాల్లో సంపూర్ణ పోషణ ప్లస్ కార్యక్రమాన్ని చేపట్టాం. మహిళల భద్రతకు

**మహిళల భద్రతపై ఇతర రాష్ట్రాలకు ఏపీ ఆదర్శం**
**సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి**

దిశా చట్టం తీసుకొచ్చాం. అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాం. దిశా యాప్ ద్వారా 6,880 మందిని పోలీసులు కాపాడారు. మద్య నియంత్రణ కోసం పూర్తిగా బెల్ట్‌షాపులు తొలగించాం. మద్యం పట్టుకుంటే షాక్ కొట్టేలా ధరలు పెంచాం. మహిళల భద్రత కోసం గ్రామ, వార్డు సచివాలయాల్లో మహిళా పోలీసు వ్యవస్థను తీసుకొచ్చాం. మహిళలపై నేరం జరిగిన వెంటనే చర్యలు తీసుకుంటున్నాం. మహిళల భద్రతపై ఇతర రాష్ట్రాలకు ఏపీ ఆదర్శంగా నిలుస్తోంది.

చరిత్రలో తొలిసారి ఎస్ఈసీగా మహిళ

'అక్కాచెల్లెమ్మలను ఆదుకునేందుకు వైఎస్సార్ ఆసరా పథకం తీసుకొచ్చాం. అదనపు ఆదాయం పొందేలా వ్యాపారాలకు ప్రోత్సాహకాలు ఇచ్చాము. 3.40 లక్షల మందికి ఉపాధి అవకాశాలు చూపించాం. 31 లక్షల మందికి ఇళ్లపట్టాలు ఇచ్చాం. ఇళ్ల స్థలాలు, ఇంటి నిర్మాణాలను కోర్టులకు వెళ్లి, కేసులు వేసి ఆపాలని చూశారు. మంచి పథకాలు ఆపాలని చూడటం ధర్మమేనా?. అందుకే కుప్పంలో జనం మొట్టికాయలు వేశారు. సున్నా వడ్డీ పథకం ద్వారా కోటి మంది మహిళలకు లబ్ధి చేకూర్చాం. వైఎస్సార్ చేయూత ద్వారా 24.56 లక్షల మందికి రూ.8,944 కోట్లు ఇచ్చాం. కాపు నేస్తం ద్వారా మహిళలకు అండగా నిలబడ్డాం. 3లక్షల 28 వేల మందికి రూ.982 కోట్ల మేర మేలు చేశాం. ఈబీసీ నేస్తం అనే కొత పథకానికి శ్రీకారం చుడతాం. వచ్చే జనవరి 9 నుంచి ఈబీసీ నేస్తం అమలు చేస్తాం. కేబినెట్‌లో మహిళా సాధికారతకు పెద్ద పీట వేశాం. చరిత్రలో తొలిసారిగా ఎస్ఈసీగా మహిళను నియమించామన్నారు.మహిళా సాధికారతపై చర్చకు చంద్రబాబు వస్తారేమో అని అనుకున్నాం. ఆలస్యం చేసినా ఇంతవరకు రాలేదు. కుప్పం ఎఫెక్ట్‌తో చంద్రబాబు రాలేదని మావాళ్లు అంటున్నారు. అక్కాచెల్లెమ్మలకు మంచి చేసే ప్రభుత్వం మాది. అమ్మ ఒడి పథకం ద్వారా వారికి అండగా నిలుస్తున్నాం. రాష్ట్రంలో 61 లక్షా 73 వేల పెన్షన్లు అందిస్తున్నాం. అందులో 36 లక్షల 70వేల మంది మహిళలకు పెన్షన్ ఇస్తున్నాం. నెలకు రూ. 1500 కోట్లకు పైగా పెన్షన్లకు ఖర్చు చేస్తున్నాం. సూర్యోదయం కంటే ముందే పెన్షన్లు అందిస్తున్నాం.

## 5 లక్షల కోట్లకు పైగా రికవరీ చేశాం: ప్రధాని



న్యూఢిల్లీ: బ్యాంకింగ్ రంగంలో తీసుకువచ్చిన సంస్కరణలు, గత ఆరేడు ఏళ్ల నుంచి ఆ రంగానికి లభిస్తున్న మద్దతు వల్ల.. దేశంలోని బ్యాంకింగ్ వ్యవస్థ బలంగా తయారైనట్లు ప్రధాని మోదీ అన్నారు. బిల్డ్ సినర్జీ ఫర్ సీమ్‌లెస్ క్రెడిట్ ఫ్లో అండ్ ఎకనామిక్ గ్రోత్ అన్న అంశంపై జరిగిన చర్చలో పాల్గొన్న మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. 2014 కన్నా ముందు ఉన్న అన్ని సమస్యలకు తాము దారులు వెతికినట్లు ఆయన చెప్పారు. ఎన్పీఏ సమస్యలను, బ్యాంకుల రిక్యాపిటలైజేషన్, ఐబీసీ సంస్కరణలు చేపట్టామన్నారు. అప్పుల రికవరీ కోసం ట్రిబ్యునల్‌ను బలోపేతం చేసినట్లు ఆయన వెల్లడించారు. కోవిడ్ వేళ కూడా బ్యాంకులు మెరుగ్గా కోలుకున్నట్లు చెప్పారు. బ్యాంకులు మరింత బలోపేతం అవుతున్నాయని, వాటిల్లో కొత్ శక్తి వచ్చినట్లు ఆయన తెలిపారు. బ్యాంకుల వద్ద రుణం తీసుకుని ఎగ్గొట్టి పారిపోయేవాళ్లు ఉన్నారని, దాని గురించి అందరూ చర్చిస్తారని, కానీ ఓ ప్రభుత్వం చాలా సాహసం చేసి ఆ రుణఎగవేత దారులను పట్టుకువస్తుందని, దాని గురించి ఎవరూ చర్చించుకోవడం లేదన్నారు. గత ప్రభుత్వాల సమయంలో స్తంభించిపోయిన లక్షల కోట్ల రూపాయాల్లో తమ ప్రభుత్వం అయిదు లక్షల కోట్లకు పైగా రికవరీ చేసినట్లు ప్రధాని మోదీ తెలిపారు.

## భారీవర్షాలపై కలెక్టర్లతో సీఎం జగన్ సమీక్ష



అమరావతి: భారీ వర్షాలు కురుస్తున్న నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాల కలెక్టర్లతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో గురువారం జరిగిన ఈ సమావేశంలో.. తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను సీఎం వైఎస్ జగన్ ఆదేశించారు. అవసరమైన చోట్ల సహాయ కార్యక్రమాలను ముమ్మరం చేయాలని ఆదేశించారు. రిజయర్వాయర్లు, చెరువులు, నీటినరుల వద్ద ఎప్పటికప్పుడు పరిస్థితిని అంచనా వేస్తూ తగిన విధంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆహారం, మందులు సిద్ధంచేసుకోవాలన్నారు.

## యుద్ధం ప్రారంభించాం.. చివరిదాకా కొట్లాడుతాం..: సీఎం కేసీఆర్



హైదరాబాద్ : రాష్ట్ర రైతాంగం ప్రయోజనాలను కాపాడుకునేందుకు యుద్ధం ప్రారంభించాం.. చివరిదాకా కొట్లాడుతామని ముఖ్యమంత్రి కేసీఆర్ తేల్చిచెప్పారు. ఇందిరా పార్క్ వద్ద నిర్వహించిన టీఆర్ఎస్ మహాధర్నాలో కేసీఆర్ ప్రసంగించారు.ఒకటే మాట చెప్తున్నా.. ప్రధాన మంత్రి గారు.. మీకు దండం పెట్టి, రెండు చేతులు జోడించి వినయపూర్వకంగా నేను అడుగుతున్నాను. మేం యాసంగిలో వరి వేయాలా? వద్దా? ఒకటే మాట చెప్పండి. మీరు తీసుకుంటరా? తీసుకోరా? మా సావు ఏదో మేం సత్తాం. వేస్తే ఏం చేయాలో ఆలోచించుకుంటాం. ఏ దారి పట్టాల్నో ఆలోచిస్తాం. అది చెప్పకుండా అబద్దాలు మాట్లాడుతున్నారు. రెండు, మూడు రోజులు వేచి చూస్తాం.. ఆ తర్వాత యుద్ధాన్ని ప్రజ్వలింపజేస్తాం. ఎక్కడిదాకా తీసుకుపోవాల్నో అక్కడిదాకా తీసుకుపోతాం .కేంద్ర ప్రభుత్వానికి ఒకటే హెచ్చరిక చేస్తున్నా.. ఈరోజు ప్రారంభమైంది. మేం పదవుల కోసమో.. ఇంకో దాని కోసమో.. మీరు పెట్టమన్న కేసుల కోసమో.. భయపడే బాపత్ కాదు. ఎట్టి పరిస్థితుల్లో కాదు. మేం అడిగేది ప్రజల సమస్యల గురించి. రాజకీయాలు ఉంటే తర్వాత.. కానీ ప్రజల సమస్యలపై సమాధానం చెప్పు. రాజకీయాలు పక్కన పెడితే.. రణం చేయడంలో ఈ దేశంలో టీఆర్ఎస్‌ను మించిన పార్టీనే లేదు. మేం యుద్ధం ప్రారంభిస్తే చివరిదాకా కొట్లాడుతాం. దేనికి కూడా భయపడం.. అదే విధంగా ముందుకు సాగుతాం. తెలంగాణ రాష్ట్ర రైతాంగ ప్రయోజనాలు కాపాడుకుంటాం అని కేసీఆర్ స్పష్టం చేశారు.

## అమ్మ జన్మనిస్తే.. జగనన్న జీవితాన్నిచ్చారు: ఎమ్మెల్యే రోజా



అమరావతి: మహిళలకు ప్రతి దశలోను ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే రోజా అన్నారు. అసెంబ్లీ సమావేశంలో భాగంగా.. మహిళా సాధికారతపై ఎమ్మెల్యే రోజా మాట్లాడుతూ.. జగనన్న ప్రభుత్వం.. మహిళా పక్షపాతి ప్రభుత్వమని తెలిపారు. మహిళల కోసం ?ఇన్ని పథకాలు తెచ్చిన ఏకైక సీఎం వైఎస్ జగన్ అని పేర్కొన్నారు. అదేవిధంగా.. మహిళల ఖాతాల్లోకి నగదు చేరేలా పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. దేశంలోనే గొప్ప పథకం అమ్మ ఒడి అని కొనియాడారు. రాష్ట్రంలో ఎంతమంది నాయకులున్నా.. జగనన్నకు సాటిరారని తెలిపారు. అమ్మ జన్మనిస్తే.. జగనన్న జీవితాన్నిచ్చాడని ఎమ్మెల్యే రోజా అన్నారు. మహిళల తలరాతను మార్చే పథకాలు అమలు చేస్తున్నారని రోజా పేర్కొన్నారు. 65 శాతం మంది మహిళలకు మున్సిపల్? చైర్మన్ల పదవులు, ఎంపీపీ పదవుల్లో 53 శాతం మహిళలకే కేటాయించారని రోజా తెలిపారు.చంద్రబాబు మహిళా ద్రోహి అని ఎమ్మెల్యే రోజా మండిపడ్డారు. కుప్పంలో చంద్రబాబును ప్రజలు ఛీకొట్టారని ఎద్దేవా చేశారు. గతంలో చంద్రబాబు ఆడవాళ్లను అవమాన పరిచారని రోజా గుర్తు చేశారు. 40 ఏళ్ల నుంచి బాబు.. ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. చంద్రబాబు, లోకేష్ వీధి రౌడీల్లాగా వ్యవహరించారని, గల్లీ గల్లీ తిరిగినా ప్రజలు పట్టించుకోలేదన్నారు. తట్టాబుట్టా సర్దుకుని చంద్రబాబు,లోకేష్ హైదరాబాద్‌కు వెళ్లిపోయే పరిస్థితి వచ్చిందని రోజా తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

## ఈనెల 26 వరకు ఏపీ అసెంబ్లీ సమావేశాలు.. బీఏసీ నిర్ణయం

అమరావతి: ఏపీ అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో గురువారం బీఏసీ సమావేశం నిర్వహించారు. స్పీకర్ తమ్మినేని సీతారాం అధ్యక్షతన ప్రారంభమైన బీఏసీ సమావేశానికి



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రులు బుగ్గన రాజేంద్రనాథ్, అనిల్ కుమార్ యాదవ్, కురసాల కన్నబాబు హాజరయ్యారు. టీడీపీ నుంచి ఎమ్మెల్యే అచ్చెన్నాయుడు హాజరయ్యారు.కాగా నవంబర్ 26 వరకు అసెంబ్లీ సమావేశాలను కొనసాగించాలని టీడీపీ కోరగా.. టీడీపీ డిమాండ్‌ను ప్రభుత్వం అంగీకరించింది. దీంతో ఈ నెల 26 వరకు ఏపీ అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని బీఏసీ సమావేశంలో నిర్ణయించారు.

## గవర్నర్ ఆరోగ్య పరిస్థితిపై సీఎం జగన్ ఆరా



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌ను పరామర్శించారు. శాసనసభ విరామ సమయంలో గవర్నర్ ఆరోగ్య పరిస్థితిపై ఫోన్‌లో ఆరా తీశారు. బుధవారమే గవర్నర్ ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో మాట్లాడిన సీఎం జగన్ సరైన సమయంలో ఆస్పత్రిలో చేర్చినట్లు వైద్యులు చెప్పారని అన్నారు. గవర్నర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు ఈ సందర్భంగా సీఎం జగన్ పేర్కొన్నారు. కాగా, 88 ఏళ్ల గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ నవంబర్ 17న మధ్యాహ్నం 1 గంటకు గచ్చిబౌలిలోని ఏఐజీ హాస్పిటల్స్‌లో అడ్మిట్ అయ్యారని వైద్యులు పేర్కొన్నారు. అయితే గవర్నర్‌కు నవంబర్ 15న కోవిడ్ పాజిటివ్‌గా తేలిందని, ప్రస్తుతం ఆయనకు ఆక్సిజన్ అందిస్తున్నామని వైద్యులు వెల్లడించారు. కాగా ఆంధ్రప్రదేశ్ గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ బుధవారం అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆయనను ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు తరలించారు. గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రిలో ఆయనకు చికిత్స అందిస్తున్నారు.

## రాజధాని ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవికి ఎదురుదెబ్బ


గుంటూరు : ఆంధ్రప్రదేశ్‌లో ఇవాళ వెలువడుతున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సత్తా చాటుతోంది. ఇప్పటి వరకూ వెలువడిన ఫలితాల్లో పశ్చిమ గోదావరి, గుంటూరు జిల్లాల్లో ఎక్కువ ఎంపీటీసీ స్థానాల్లో టీడీపీ జెండా ఎగిరింది. వైసీపీ ముఖ్యనేతలు, ఎమ్మెల్యేలు, మంత్రుల స్వగ్రామాల్లో సైతం టీడీపీ జెండా ఎగరడం గమనార్హం. ఇప్పటికే సర్పంచ్, మున్సిపాలిటీ ఎన్నికల్లో ఇదే జరగ్గా.. తాజాగా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లోనూ సేమ్ సీన్ రిపీటయ్యింది.రాజధాని వైసీపీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవికి సొంత నియోజకవర్గంలో (తాడికొండ) ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. ఫిరంగిపురం మండలంలో రెండు ఎంపీటీసీ స్థానాలుండగా.. ఈ రెండు చోట్లా టీడీపీ జెండా ఎగిరింది. ఈ రెండు స్థానాలను అధికార వైసీపీ ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రచారం



చేసుకున్నప్పటికీ ఏ మాత్రం వారి ప్రయత్నాలు ఫలించలేదు. గుండాలపాడులో 457 ఓట్లు, వేమవరం 93 ఓట్ల మెజారిటీతో టీడీపీ అభ్యర్థులు ఘన విజయం సాధించారు. కాగా.. రాజధాని నియోజకవర్గంలో రెండు స్థానాల ఓటమితో వైసీపీ డీలాపడినట్లయ్యింది. ఈ ఓటమితో వైసీపీ పెద్దల నుంచి శ్రీదేవికి పెద్ద ఎత్తున ఫోన్లు కూడా వచ్చినట్లు తెలుస్తోంది. ఈ ఓటమిపై శ్రీదేవి ఎలా రియాక్ట్ అవుతారో వేచి చూడాలి.

## నైరుతి బంగాళాఖాతంలో వాయుగుండం

అమరావతి: నైరుతి బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడింది. చెన్నైకి ఆగ్నేయంగా 310 కి.మీ. దూరంలో వాయుగుండం కేంద్రీకృతమైంది. చెన్నై సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. తీరం దాటే సమయంలో రాయలసీమలో తేలికపాటి జల్లులు కురిసే అవకాశం ఉంది. పలుచోట్ల భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. దక్షిణ కోస్తాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.



# సంపాదకీయం

శుక్రవారం 19 నవంబరు 2021

## దేశ రాజధానిలో ప్రమాద ఘంటికలు

ఢిల్లీలో ప్రమాదఘంటికలు మోగిస్తున్న కాలుష్యానికి చెక్ పెట్టేదెలా..? ప్రజల ప్రాణాలకు పెను ప్రమాదంగా మారిన పొల్యూషన్‌ను నియంత్రించేదెలా..? ఈ అంశాలపైనే కసరత్తు చేస్తున్నాయి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు. కాలుష్యం కట్టడికి ఏర్పాటుచేసిన అత్యవసర సమావేశంలో కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో ఓ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఢిల్లీ–ఎన్సీఆర్ పరిధిలోని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులందరూ వీలైనంతగా ప్రజా రవాణా వ్యవస్థను వినియోగించాలని ఆదేశించారు. ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం సర్క్యులర్ జారీ చేసింది. అయితే ఇప్పటికే వాహనాలకట్టడి, విద్యుత్ ప్లాంట్లు, పరిశ్రమల మూసివేత, పంటవ్యర్థాల దహనం, ప్రత్యామ్నాయాలపై చర్చిస్తున్నారు. అలాగే నిర్మాణ పనులపై నిషేధం విధించాలని.. అన్ని సంస్థలు వర్క్ ఫ్రమ్ హోమ్ విధానంలో పనిచేయాలని నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే.ఇక ఇప్పటికే కాలుష్యం కట్టడికి తీసుకున్న చర్యలను ఈ నెల చివరి వరకు పొడిగించింది ఢిల్లీ ప్రభుత్వం. వాహనాల నుంచి విడుదలయ్యే కాలుష్య నియంత్రణకు రెడ్ లైట్ ఆన్, గాడీ ఆఫ్ క్యాంపెయిన్..డిసెంబర్ 3 వరకు కొనసాగనుంది. పాఠశాలలు, కాలేజీలను కూడా మూసివేశారు. విపరీతంగా పెరిగిపోయిన కాలుష్యంతో ఢిల్లీ ఎన్సీఆర్ పరిధిలో ప్రజలు పలు రోగాల బారిన పడుతున్నారు. శ్వాస సంబంధిత సమ్యసలు, కళ్ల మంటలతో ఇబ్బంది పడుతున్నారు. గత రెండు వారాల్లో హాస్పిటల్స్‌కు వెళ్లే వారి సంఖ్య మరింత పెరిగిపోయింది.దేశ రాజధానిలో వాయు కాలుష్యం అత్యంత ప్రమాదకరస్థాయికి చేరుకుంది. ఢిల్లీ–నేషనల్ క్యాపిటల్ రీజియన్ పరిధి మొత్తం విషపూరితంగా తయారైంది. కాలుష్యం తీవ్రత రోజురోజుకూ అధికమౌతోంది. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ వెరీ పూర్ కేటగిరీలోనే కొనసాగుతోంది. వాయు కాలుష్యం తీవ్రరూపం దాల్చడాన్ని సుప్రీంకోర్టు సైతం తీవ్ర ఆందోళనను వ్యక్తం చేసింది. లాక్‌డౌన్‌ను విధించాలంటూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ సైతం ఆదేశాలను జారీ చేశారు.ఢిల్లీ–నేషనల్ క్యాపిటల్ రీజియన్ పరిధి మొత్తం విషపూరితంగా తయారైంది. కాలుష్యం తీవ్రత రోజురోజుకూ అధికమౌతోంది. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ వెరీ పూర్ కేటగిరీలోనే కొనసాగుతోంది. వాయు కాలుష్యం తీవ్రరూపం దాల్చడాన్ని సుప్రీంకోర్టు సైతం తీవ్ర ఆందోళనను వ్యక్తం చేసింది. లాక్‌డౌన్‌ను విధించాలంటూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ సైతం ఆదేశాలను జారీ చేశారు. పిటీషన్‌పై విచారణ.. ఢిల్లీలో నానాటికీ తీవ్రతరమౌతూ వస్తోన్న వాయు కాలుష్యాన్ని నియంత్రించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలను తీసుకోవాలని కోరుతూ 17 సంవత్సరాల విద్యార్థి దాఖలు చేసిన పిటీషన్‌పై సుప్రీంకోర్టు విచారణ చేపట్టిన విషయం తెలిసిందే. దీనిపై కేంద్రం, ఢిల్లీ ప్రభుత్వాలకు నోటీసులను జారీ చేసింది. దీనిపై విచారణను కొనసాగిస్తోంది. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ, జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ సూర్యకాంత్‌తో కూడిన ముగ్గురు న్యాయమూర్తుల వాదనలను వింటోంది. కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, ఢిల్లీ ప్రభుత్వం తరఫున అభిషేక్ మను సింఘ్వీ తమ వాదనలను వినిపిస్తోన్నారు. పిటీషన్‌పై విచారణ సందర్భంగా సీజేఐ ఎన్వీ రమణ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఘాటుగా స్పందించారు. టీవీ డిబేట్లల్లో ఏర్పాటయ్యే చర్చలు.. మరింత కాలుష్యానకి కారణమౌతున్నాయని అన్నారు. అందులో పాల్గొనే వారికి అంశాలపై ఎలాంటి అవగాహన ఉండట్లేదని చెప్పారు. రోజువారీ కంటే.. టీవీల్లో చోటు చేసుకుంటోన్న డిబేట్లు మరింత కాలుష్యానికి కారణమౌతున్నాయని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.ఎవరిఅజెండావారికిఉందనిసీజేఐ అన్నారు.తన వాదనలను వినిపిస్తోన్న అభిషేక్ మను సింఘ్వీని ఉద్దేశించి చీఫ్ జస్టిస్ రమణ మాట్లాడుతూ– దినపత్రికలను చదువుతారా? అని ప్రశ్నించారు. ఈ రోజు దినపత్రికల్లో ఎవరికి తోచిన విధంగా వారు ఢిల్లీ వాయు కాలుష్యానికి సంబంధించిన స్టాటిస్టిక్స్‌ను ప్రచురించాయని అన్నారు. వాయు కాలుష్యాన్ని నివారించడంలో భాగంగా దీపావళి నాడు బాణాసంచాను కాల్చడాన్ని ఢిల్లీ ప్రభుత్వం నిషేధించిందని మను సింఘ్వీ చెప్పగా.. ఆయన విభేదించారు.

# చికెన్ తో పోటీ పడుతున్న టమాట




కర్నూలు, నవంబర్ 18, (న్యూస్ పల్స్)ఆంధ్ర ప్రదేశ్ లో గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలతో కూరగాయల ధరలకు రెక్కలు వచ్చాయి. ముఖ్యంగా ఉల్లిపాయ, టమాటా ధరలకు సామాన్యుల కంట కన్నీరు పెట్టిస్తున్నాయి. భారీ వర్షాలు, వరదలతో పంటలు నీట మునిగాయి. దీంతో నాన్ వెజ్ ధరలతో టమాటా , ఉల్లిపాయ ధరలు పోటీ పడుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. ముఖ్యంగా ప్రతి ఇంట్లోనూ ఉండే టమాటా వైపు చూడాలంటే భయమేస్తుందని వాపోతున్నారు. గత నెల రోజులక్రితం రూ. 30 లు ఉండగా? తాజాగా రూ. 100 లకు చేరుకుంది. రిటైల్ మార్కెట్లోనే కాదు.. వ్యవసాయ మార్కెట్ లో కూడా ఎన్నడూ లేనంతగా టమాటా ధర ఆకాశాన్ని తాకుతుండడంతో ఏమి కొనాలి ఏమి తినాలి అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏపీలో టమాటాకు పుట్టినిల్లుగా భావించే చిత్తూరు జిల్లా మదనపల్లె వ్యవసాయ మార్కెట్ చరిత్రలోనే ఎన్నడూ లేనంతగా కిలో టమాటా ఏకంగా రూ. 100 పలికింది. దీనికి కారణం ఏపీలో కురుస్తున్న వర్షాలు అని వ్యాపారాలు చెబుతున్నారు.మదనపల్లె వ్యవసాయ మార్కెట్ నుంచి తూర్పు, ఉత్తరాంధ్ర, తెలంగాణ, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు టమాటాలు ఎగుమతి అవుతున్నాయి. నాణ్యమైన టమాటా ధరలు కిలో రూ.6 నుంచి రూ.14 వరకు హోల్‌సేల్‌లో విక్రయించేవారు. సెప్టెంబర్ చివరిలో మార్కెట్, గత వారంలో రూ. 50–70కి చేరుకుంది. అయితే ఇప్పుడు వ్యవసాయ మార్కెట్ చరిత్రలోనే ఎన్నడూ లేనంతగా కిలో టమాటా ఏకంగా రూ. 100 పలికింది. మరోవైపు కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు కూరగాయల మార్కెట్‌లోనూ టమాటా ధర భారీగా ఉంది. రెండు రోజుల క్రితం ఇక్కడ కిలో టమాటా ధర రూ. 50–60 మధ్య ఉండగా.. ఇప్పుడు రూ. 100కు చేరింది. 28 కిలోలు ఉండే క్రేట్ ధర మార్కెట్‌లో గరిష్ఠంగా రూ. 2,800 పలికింది.నిన్నమొన్నటివరకూ కిలో రూ. 20 నుంచి రూ. 30 వరకూ ఉన్న కిలో కూరగాయలు వర్షాలతో ఒక్కసారిగా పెరిగిపోయాయి. కొన్ని కూరగాయల ధరలు కిలోకు వంద రూపాయలకు చేరువలో ఉన్నాయి. మరికొన్ని 50 రూపాయాలకు తక్కువ కాకుండా ఉన్నాయి. దీంతో సామాన్య ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఓ వైపు కరోనాతో అంతంత మాత్రంగా ఉన్న ఆర్థిక పరిస్థితిలో సామాన్యులు, మధ్య తరగతివారు ఇప్పుడు పెరుగుతున్న కూరగాయల ధరలకు విలవిలలాడుతున్నారు. ఏమి కొనాలి, ఏమి తినాలి అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూరగాయల ధరలు తగ్గేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.ఈ ఏడాది మేం తీవ్రంగా నష్టపోయాం. ఇప్పుడు పెరిగిన ధరలు మాకు కొంత ఊరటనిస్తున్నాయి. భారీ వర్షాల కారణంగా ఇతర రాష్ట్రాల్లో పంట తక్కువగా ఉండడంతో.. మదనపల్లె మార్కెట్‌లో టమాటాకు డిమాండ్ పెరిగింది. గత వారంలో కిలో ధర రూ.74కి చేరింది. ఇప్పుడు వందకు చేరుకుంది. తమిళనాడు, తెలంగాణ తదితర రాష్ట్రాలకు చెందిన టమాటా వ్యాపారులు స్థానిక వ్యాపారులకు ఆర్డర్లు ఇస్తున్నారు" అని మదనపల్లెకు చెందిన రైతు తెలిపారు

# తగ్గని జగన్ గ్రాఫ్

విజయవాడ, నవంబర్ 18, (న్యూస్ పల్స్)జగన్ అధికారంలోకి వచ్చి సుమారు మూడేళ్లు కావస్తుంది. మూడేళ్ల పాటు జగన్ సంక్షేమ కార్యక్రమాలపైనే ఎక్కువగా ఫోకస్ పెట్టారు. కరోనా వైరస్ వల్ల కూడా ఇతర అంశాలపై దృష్టి పెట్టకపోవడానికి ఒక కారణం కావచ్చు. కానీ ఏపీలో అభివృద్ధి అనేది లేదన్నది అందరూ అంగీకరించే సత్యం. అయినా జగన్ చరిష్మా ఏమాత్రం తగ్గ లేదని వరస ఎన్నికల ఫలితాలు చెబుతున్నాయి. అంటే ప్రజలు జగన్ వైపే ఉన్నారని ఎన్నికల రిజల్ట్ చెబుతున్నాయి. కానీ విపక్షాలు మాత్రం జగన్ గ్రాఫ్ పూర్తిగా పడిపోయిందనే అభిప్రాయంలో ఉన్నాయి. ముఖ్యంగా విపక్ష నేత చంద్రబాబు జగన్ పై తీవ్ర వ్యతిరేకత ఉందని అభిప్రాయపడుతున్నారు. ఇప్పుడు ఏ ఎన్నికలు జరిగినా అధికార పార్టీకి అనుకూలంగానే ఉంటాయని, అది చూసి కంగారు పడాల్సిన అవసరం లేదని, క్షేత్రస్థాయిలో జనం జగన్ పాలన పట్ల వ్యతిరేకతతో ఉన్నారని సీనియర్ నేతలకు చంద్రబాబు చెబుతూ వస్తున్నారు. ఇక భారతీయ జనత పార్టీ అదే అభిప్రాయంలో ఉంది. రాజధాని అమరావతి దగ్గర నుంచి ఎయిడెడ్ స్కూళ్ల వరకూ జగన్ తీసుకున్న నిర్ణయాలతో ప్రజల్లో వ్యతిరేకత ప్రారంభమయిందని అభిప్రాయపడుతోంది. అమిత్ షాకు కూడా బీజేపీ రాష్ట్ర నేతలు అదే నివేదిక ఇచ్చారు. ప్రధానంగా మధ్యతరగతి, ఉన్నత, ఉద్యోగ వర్గాల్లో తీవ్ర వ్యతిరేకత ఇప్పటికే ఉందని అన్ని పార్టీలూ అభిప్రాయపడుతున్నాయి. క్షేత్రస్థాయిలో వారికి అందిన సమాచారం మేరకు జగన్ గ్రాఫ్ తగ్గినట్లే భావిస్తున్నారు. కంటితో చూసి నిర్ణయాలు తీసుకుంటేనే? మరోవైపు పదవుల పంపకాలు, సంక్షేమ పథకాలతో జగన్ గ్రాఫ్ ఏమాత్రం తగ్గలేదని వైసీపీ నేతలు పైకి చెబుతున్నా లోపల మాత్రం బింకంగానే ఉన్నారు. ఇసుక, మద్యం వంటివి వచ్చే ఎన్నికల్లో పార్టీని ఇబ్బంది పెట్టే అవకాశాలున్నాయని వైసీపీ నేతలే అంతర్గత సంభాషణల్లో అంగీకరిస్తున్నారు. జగన్ కు తెలియకుండానే తప్పులు జరుగుతున్నాయి. అందుకే జగన్ కంటితో చూసి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. గతంలో మాదిరి అయితే జగన్ గ్రాఫ్ ప్రస్తుతం లేదనే చెప్పుకోవాలి. అయితే ఎంత మేర తగ్గింది? ఆ మేరకు విపక్షాలకు ప్లస్ అవుతుందా? అంటే అది ఖచ్చితంగా చెప్పలేని పరిస్థితి.

# కంచుకోటల్లో పంక్చర్లు

గుంటూరు, నవంబర్ 18, (న్యూస్ పల్స్)ఏపీలో అధికార వైసీపీ హవా నడుస్తూనే ఉంది. 2019 ఎన్నికల దగ్గర నుంచి చూసుకుంటే?ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల వరకు వైసీపీ వన్ సైడ్ విజయాలు సాధిస్తూనే వస్తుంది. అసలు టీడీపీకి ఏ మాత్రం ఛాన్స్ ఇవ్వడం లేదు. పంచాయితీ, ఎంపిటిసి, జెడ్‌పిటిసి, మున్సిపల్, కార్పొరేషన్, తిరుపతి, బద్వేలు ఉపఎన్నికలు, ఎమ్మెల్సీ ఎన్నికలు?ఇలా అన్నిటిల్లోనూ వైసీపీ హవా కొనసాగుతుంది.చెప్పుకోవాల్సిన విషయం ఏంటంటే 2019 ఎన్నికల్లో టీడీపీ గెలిచిన స్థానాల్లో ఇప్పుడు వైసీపీ హవా నడుస్తోంది. ముఖ్యంగా చంద్రబాబు కంచుకోట కుప్పం?అక్కడ టీడీపీ పరిస్తితి మరీ ఘోరంగా తయారైంది. పంచాయితీ, ఎంపిటిసి, జెడ్‌పిటిసి ఎన్నికల్లో ఎలాగో చిత్తు అయింది. ఇప్పుడు కీలకంగా భావించిన కుప్పం మున్సిపాలిటీలో సైతం టీడీపీ చిత్తుగా ఓడింది. అంటే దీని బట్టి చూస్తే కుప్పంలో వైసీపీ ఆధిక్యంలోకి వచ్చిందని అర్ధమవుతుంది. నెక్స్ట్ ఎన్నికల్లో కుప్పంలో బాబుకు గెలిచే అవకాశాలు తగ్గిపోయాయి.కుప్పంతో మరో రెండు కంచుకోటల్లో టీడీపీ ఘోరంగా ఓడిపోయింది. కుప్పంతో పాటు ఉండి నియోజకవర్గం కూడా టీడీపీ కంచుకోటే. ఇక్కడ టీడీపీ కేవలం 2004 ఎన్నికల్లోనే ఓడిపోయింది. 1983, 1985, 1989, 1994, 1999, 2009, 2014, 2019 ఎన్నికల్లో టీడీపీదే గెలుపు. అలాంటి చోట ఇప్పుడు వైసీపీ హవా మొదలైంది.ఎలాగో స్థానిక ఎన్నికల్లో వైసీపీ సత్తా చాటింది. ఇక కీలకమైన ఆకివీడు నగర పంచాయితీలో కూడా వైసీపీ విజయం సాధించింది. ఇక్కడ టీడీపీ–జనసేనలు కలిసి పోటీ చేసిన ప్రయోజనం లేకుండా పోయింది. అలాగే టీడీపీకి మరో కంచుకోటగా ఉన్న పెనుకొండలో వైసీపీ హవా కంటిన్యూ అవుతుంది. తాజాగా జరిగిన పెనుకొండ మున్సిపాలిటీలో వైసీపీ అదిరిపోయే విజయాన్ని సొంతం చేసుకుంది. ఇలా టీడీపీ కంచుకోటల్లో సైకిల్‌కు వరుసగా పంక్చర్లు పడిపోతున్నాయి. ఇదే పరిస్తితి వచ్చే ఎన్నికల వరకు కొనసాగితే?ఈ నియోజకవర్గాల్లో వైసీపీ గెలవడం ఖాయం.

# సముద్ర జలాల్లోకి సంధాయక్

విశాఖపట్టణం, నవంబర్ 18, (న్యూస్ పల్స్)సహజ సిద్ధమైన భౌగోళిక రక్షణతో పాటు శత్రుదేశాలకు సుదూర కేంద్రంగా.. తూర్పు తీరంలో వ్యూహాత్మక రక్షణ ప్రాంతంగా.. విశాఖపట్నం కీలకంగా మారింది. 1971లో జరిగిన యుద్ధంలో పాకిస్థాన్‌ని ఓడించి.. జాతి గర్వించదగ్గ గెలుపునందించిన విశాఖ పేరు వింటే.. తెలుగు ప్రజల గుండె ఉప్పొంగుతుంది. మరి సముద్ర రక్షణలో శత్రువులను సమర్థంగా ఎదుర్కొనే యుద్ధ నౌకని విశాఖపట్నం పేరుతో పిలిచే రోజు సమీపించింది. భారత నౌకాదళం ఐఎన్ఎస్ విశాఖపట్నం పేరుతో భారీ యుద్ధ నౌకని సిద్ధం చేసింది. ఈ నెల 21న రక్షణ శాఖ మంత్రి రాజ్‌న్యాథ్ సింగ్ చేతుల మీదుగా ముంబైలో జాతికి అంకితం చేయనున్నారు. అనంతరం తూర్పు నౌకాదళం కేంద్రంగా ఐఎన్ఎస్ విశాఖపట్నం సేవలందించనుంది. ఆత్మ నిర్భర్ భారత్‌లో భాగంగా ప్రాజెక్ట్?15బీ పేరుతో నాలుగు స్టెల్త్ గైడెడ్ మిసైల్ డిస్ట్రాయర్ యుద్ధ నౌకలు తయారు చేయాలని భారత నౌకాదళం సంకల్పించింది. ఈ నౌకలకు దేశంలోని నాలుగు ప్రధాన దిక్కుల్లో ఉన్న కీలక నగరాలు విశాఖపట్నం, మోర్ముగావ్, ఇంఫాల్, సూరత్ పేర్లు పెట్టాలని నిర్ణయించింది. తొలి షిప్‌ని విశాఖపట్నంపేరుతో తయారు చేశారు.2011 జనవరి 28న ఈ ప్రాజెక్టు ఒప్పందం జరిగింది. 2013 అక్టోబర్‌లో షిప్ తయారీ పనులను వై?12704 పేరుతో ముంబైలోని మజ్‌గావ్ డాక్స్ లిమిటెడ్(ఎండీఎల్) ప్రారంభించింది. ఇది సముద్ర ఉపరితలంపైనే ఉంటుంది.. కానీ ఎక్కడి శత్రువుకి సంబంధించిన లక్ష్యాన్నైనా ఛేదించి మట్టుబెట్టగలదు. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన ఐఎన్ఎస్ విశాఖపట్నం శత్రువుల పాలిట సింహస్వప్నంగా చెప్పుకోవచ్చు. సాగర గర్భాన్ని శోధిస్తూ భారత భూభాగాన్ని పరిరక్షిస్తూ.. తిరుగులేని శక్తిగా సేవలందించేందుకు మరో నౌక సన్నద్ధమవుతోంది. 1981 నుంచి దేశ రక్షణలో ముఖ్య భూమిక పోషిస్తూ అనేక కీలక ఆపరేషన్లలో తనదంటూ ప్రత్యేక ముద్ర వేసుకుని.. ఈ ఏడాది జూన్‌లో సేవల నుంచి ఐఎన్ఎస్ సంధాయక్ నిష్క్రమించింది. దాని స్థానంలో హైడ్రోగ్రాఫిక్ సర్వే షిప్(లార్జ్) సంధాయక్‌ని నిర్మిస్తున్నారు. ఈ నౌక నిర్మాణానికి సంబంధించి రక్షణ మంత్రిత్వ శాఖకు, కోల్‌కతాలోని గార్డెన్ రీచ్ షిప్‌బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్(జీఆర్ఎస్ఈ) మధ్య ఒప్పందం జరిగింది. హల్ నిర్మాణం పూర్తయిన నేపథ్యంలో డిసెంబర్‌లో తొలిసారిగా సముద్ర జలాల్లోకి రానుంది.అనంతరం.. బేస్ ట్రయల్స్, సీ ట్రయల్స్ పూర్తి చేయనున్నారు. ప్రస్తుతం ఉన్న సంధాయక్ షిప్‌ల కంటే.. ఇది అతి పెద్ద సర్వే నౌకగా అవతరించబోతోంది. సముద్రలోతుల్ని, కాలుష్యాన్ని సర్వే చేయడంలో సంధాయక్ ప్రపంచంలోనే మేటి షిప్‌గా పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారవుతోంది. ఇందులో కొత్త సాంకేతికతతో కూడిన హైడ్రోగ్రాఫిక్ పరికరాలు అమర్చారు. హిందూ మహా సముద్రంలోని భౌగోళిక డేటాని సేకరించేందుకు తొలిసారిగా దీన్ని వినియోగించనున్నారు.

## అప్పుడు వర్షాభావం... ఇప్పుడు అధిక వర్షాలు...

అనంతపురం, నవంబర్ 18, (న్యూస్ పల్స్)వేరుశనగ రైతు భయపడిందే జరిగింది. వర్షభావం, అధిక వర్షాలతో ఈ ఏడాదీ పంట చేతికందకుండా పోయింది. గత ఏడాది కూడా వేరుశనగ రైతులు నష్టాలను చవిచూశారు. దీంతో, ప్రస్తుత సీజన్ ప్రారంభంలో మంచి వర్షాలు పడినా రైతులు విత్తనం వేయడానికి వెనకడుగు వేశారు. అనంతపురం జిల్లాలో వేరుశనగ సాధారణ సాగు విస్తీర్ణం 15 లక్షల ఎకరాలు కాగా, ఈ ఏడాది 10.89 లక్షల ఎకరాల్లో వేశారు. పంట దిగుబడికి కీలకమైన నెలల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. ఎకరానికి పది బస్తాల వరకు దిగుబడి రావాల్సి ఉండగా మూడు బస్తాలు కూడా రావడం లేదు. వచ్చిన కాస్త పంట కూడా నూర్పిడి జరుగుతున్న సమయంలో కురుస్తోన్న వర్షాలకు చేతికందకుండాపోతోంది.వేరుశనగను జూన్, జులై నెలల్లో వేస్తారు. ఈ ఏడాది ఈ నెలల్లో జిల్లాలో మంచి వర్షాలే పడ్డాయి. జూన్ సాధారణ వర్షపాతం 63.9 మిల్లీమీటర్లు కాగా, 102 మిల్లీమీటర్లు, జులైలో సాధారణ వర్షం 67.4 మిల్లీమీటర్లు కాగా, 124.2 మిల్లీమీటర్లు నమోదైంది. ఈ రెండు నెలలూ సాధారణం కంటే అధికంగా వర్షాలు పడ్డాయి. పంట దిగుబడికి కీలకమైన ఆగస్టులో 88.7 మిల్లీమీటర్ల సాధారణ వర్షాపాతానికి గానూ 71.5 మిల్లీమీటర్లు, సెప్టెంబరులో 118.4 మిల్లీమీటర్ల సాధారణ వర్షపాతానికి గానూ 46.2 మిల్లీమీటర్లు నమోదైంది. కీలకమైన సమయంలో లోటువర్షపాతం వల్ల దిగుబడి బాగా పడిపోయింది.

# కుప్పంలో కనిపించని పోరాటం


తిరుపతి, నవంబర్ 18, (న్యూస్ పల్స్)తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుకు మున్సిపల్ ఎన్నికలు షాకిచ్చాయనే చెప్పాలి. మూడు ప్రాంతాల్లో ఎక్కడా టీడీపీకి ఫలితాలు అనుకూలంగా లేవు. కేవలం ఒక్క మున్సిపాలిటీలోనే టీడీపీ విజయం సాధించింది. అక్రమాలు జరిగాయని తప్పించుకోవచ్చు. వైసీపీ దౌర్జన్యాలని చెప్పి చంద్రబాబు డైలాగ్ లు కొట్టవచ్చు. కానీ వాస్తవ పరిస్థితి చూస్తే ప్రజలు టీడీపీకి అనుకూలంగా లేరన్నది మరోసారి అర్థమయింది. సొంత నియోజకవర్గం కుప్పం మున్సిపాలిటీ చేజారిపోవడం రాష్ట్రంలో టీడీపీ దుస్థితికి అద్దం పడుతుంది. చంద్రబాబు ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఏర్పడింది. కేవలం రాజారెడ్డి రాజ్యాంగం, పులివెందుల పంచాయతీ అని ప్రజలను డైవర్ట్ చేయాలనుకుంటే పొరపాటే. జనంలోకి వెళ్లకుండా పార్టీ కార్యాలయంలో కూర్చుని వైసీపీ పై నిందలు వేస్తే ప్రజలు పట్టించుకోరని ఇప్పటికే అనేక ఫలితాలు వెల్లడించాయి. కానీ చంద్రబాబు మాత్రం తన పద్ధతి మార్చుకోలేదు. అనుకూల మీడియా సహకారంతో అందలం ఎక్కవచ్చని భావిస్తున్న చంద్రబాబుకు కుప్పం ఫలితాలే గుణపాఠం చెప్పాయని అనుకోవాలి. నిజానికి కుప్పంలో అధికార పార్టీ అనేక అక్రమాలకు పాల్పడి ఉండవచ్చు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేసి ఉండవచ్చు. కానీ నువ్వు మూడు దశాబ్దాలుగా కుప్పంలో ఉండి సాధించిందేమిటన్న సందేహం ఖచ్చితంగా కలుగుతుంది. ఏడు సార్లు కుప్పం ప్రజలు గెలిస్తే అక్కడ నీ పట్టేమిటన్న ప్రశ్న తలెత్తుతోంది. ఎన్ని ప్రలోభాలు పెట్టినా నీ నాయకత్వం సరిగ్గా ఉంటే ప్రజలు ఎందుకు అటు వైపు మొగ్గు చూపుతారు. దొంగ ఓట్లంటూ తప్పించుకోవడానికి చూస్తే నిన్ను ఏమీ అనలేం. నీ ఖర్మ అని వదిలేయడం తప్ప. అన్ని చోట్లా మంచి ఫైట్ ఇచ్చినా? ఇక మిగిలిన మున్సిపాలిటీల్లో నాయకత్వం ఉన్న చోట కొద్దో గొప్పో టీడీపీ పోరాడింది. దాచేపల్లిలో మంచి ఫైట్ ఇచ్చింది. 12 మున్సిపాలిటీల్లో కుప్పం తప్ప అన్ని చోట్లా టీడీపీ కొద్దోగొప్పో ఫైట్ ఇచ్చింది. దీనిని ఏమనుకోవాలి. నాయకత్వ సమస్య అనుకోవాలా? ఇప్పటికైనా చంద్రబాబు పరనిందలను మానుకుని ఆత్మపరిశీలన చేసుకోవడం మంచిది. లేదు.. నేనింతే అని అనుకుంటే వచ్చే ఏ ఎన్నికల్లో అయినా ఇదే రకమైన ఫలితాలు చూడక తప్పదు. నాయకత్వం ఉన్నా ప్రజల్లో నమ్మకం కల్గించలేకపోవడమే ఈ ఓటమికి ప్రధాన కారణం.

# టీడీపీలో ఊపు నిచ్చిన దర్శి

ఒంగోలు, నవంబర్ 18, (న్యూస్ పల్స్)దర్శి మున్సిపాలిటీ చిన్నదే కావచ్చు. అక్కడ టీడీపీ విజయం సామాన్యమైనది కాదు. పన్నెండు మున్సిపాలిటీలో ఒక్క మున్సిపాలిటీ ఓడిపోతే ఏమిటన్న ఆలోచన చేయవచ్చు. కానీ ఇక్కడ రానున్న ఎన్నికలకు డేంజర్ బెల్స్ మోగుతున్నాయని జగన్ అర్థం చేసుకోవాల్సి ఉంటుంది. వచ్చే ఎన్నికలలో దర్శి నియోజకవర్గం చేజారినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. నిజానికి ఇక్కడ టీడీపీకి పెద్దగా ఎవరూ నాయకులు లేరు. ఉన్న వాళ్లంతా వైసీపీలోనే ఉన్నారు. అదే ఇప్పుడు చిక్కయింది దర్శి నియోజకవర్గం వైసీపీలో ఎప్పటి నుంచో రెండు గ్రూపులున్నాయి. ఒకటి ఎమ్మెల్యే మద్ది శెట్టి వేణుగోపాల్ వర్గం కాగా, మరొకటి బూచేపల్లి శివప్రసాద్ రెడ్డిది. 2019 ఎన్నికల ఫలితాలు వెలువడిన నాటి నుంచే రెండు గ్రూపులుగా వైసీ?పీ ఇక్కడ వర్ధిల్లుతోంది. ఇద్దరిదీ వేర్వేరు దారులు. తమ అనుచరులకు ప్రయోజనం చేకూర్చాలని ఇద్దరూ తెగ పోటీ పడుతుంటారు. ప్రజలను మాత్రం పట్టించుకోరు. జడ్పీ ఛైర్మన్ పదవి ఇచ్చినా...? దర్శిలో విభేదాలు సమసిపోతాయని భావించిన జగన్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి తల్లికి ప్రకాశం జిల్లా పరిషత్ ఛైర్మన్ పదవిని కేటాయించారు. అయినా బూచేపల్లి తన ఆధిపత్యాన్ని చెలాయించేందుకు ప్రయత్నిస్తున్నారు. దర్శి మున్సిపల్ ఎన్నికలకు ఇద్దరి మధ్య సయోధ్య కుదర్చడానికి జగన్ ప్రత్యేకంగా ఇక్కడ కాకాణి గోవర్ధన్ రెడ్డిని నియమించారు. ఆయన చేసిన ప్రయత్నాలు కూడా సఫలం కాలేదు. దర్శి వైసీపీలో ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్, బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, మాజీ మంత్రి శిద్దారాఘవరావు, కదిరి బాబూరావు వంటి నేతలున్నారు. టీడీపీకి ఇక్కడ పెద్దగా ఎవరూ లేరు. ఉన్న నేతల్లో కొద్దిగా నారపుశెట్టి పాపారావు ఒక్కరే కొంత పట్టున్న నేత. అయినా ఇక్కడ టీడీపీ గెలిచింది. ఇక్కడ టీడీపీ విజయం అని చెప్పే కన్నా, వైసీపీ చేతకాని తనం, కుమ్ములాటలే కొంప ముంచాయని చెప్పకతప్పదు. జగన్ పదవులిచ్చినా ప్రయోజనం లేకుండా పోయింది.

## ధర్మాన ఆగ్రహం వెనుక కారణం..

శ్రీకాకుళం, నవంబర్ 18, (న్యూస్ పల్స్)నిర్మొహమాటంగా చెప్పేవారే నిజమైన మిత్రులు. అలాగే నిజాలు మొహం మీద చెప్పేవారు శత్రువులు కాదు. ఇది అన్ని రంగాలకు వర్తిస్తుంది. ముఖ్యంగా రాజకీయాల్లో నిజాలు చెప్పేవారిని మిత్రులుగానే చూడాలి తప్ప శత్రువులుగా పరిగణించకూడదు. జగన్ ఎవరినీ కలవరు. ఎవరితో మాట్లాడేందుకు ఇష్టపడరు. అవసరమైతే తప్ప జగన్ ఎవరినైనా పిలిచి మాట్లాడరు. దీంతో జగన్ కు క్షేత్ర స్థాయిలో ఉన్న పరిస్థితులు ఎప్పటికీ తెలియవు. అధికారులు చెప్పేవన్నీ నిజాలు కావు. అందుకే సీనియర్ నేత ధర్మాన ప్రసాదరావు ఉన్నది ఉన్నట్లు చెబుతారు. మంత్రివర్గంలో చోటు దక్కలేదని ఆయన అసహనం వెళ్లగక్కుతున్నారని కొందరు వైసీపీ నేతలు అనుకోవచ్చు. కానీ ధర్మాన ప్రసాదరావు చెప్పేవన్నీ నిజాలే. ఆయన పదవి కోసం చెప్పారనుకోవడానికి వీలులేదు. ఎందుకంటే క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తలకు, నేతలకు ఎదురవుతున్న కష్టాలను ధర్మాన కుండబద్దలు కొట్టేశారు. ప్రభుత్వం నిర్ణయం మార్చుకోకుంటే నష్టం తప్పదన్న పరోక్ష వార్నింగ్ ఇచ్చేశారు. రాష్ట్రంలో అనేక పనులు నిలిచిపోయాయి. జగన్ నిర్ణయాలు ఏవీ అమలు కావడం లేదు. రోడ్ల దగ్గర నుంచి భవనాల వరకూ పనులు నిలిచిపోయాయి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చూసి కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకు రావడం లేదు. దీంతో పార్టీ నేతలే తమ నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులు చే?సేందుకు ముందుకు వచ్చారు. కానీ ప్రభుత్వం నిర్ణయించిన ధరలతో వారు పనులు చేసి నష్టపోతున్నారు. ఇదే విషయాన్ని ధర్మాన ప్రసాదరావు తెలిపారు. పార్టీ కార్యకర్తలు నష్టపోతున్న విషయాన్ని



జగన్ దృష్టికి తీసుకెళ్లాలని ప్రయత్నించారు. కుదరలేదు. పంచాయతీరాజ్ శాఖ మంత్రికి చెప్పారు. కానీ ఎటువంటి నిర్ణయం వెలువడ లేదు. దీంతో ధర్మాన ప్రసాదరావు నేరుగా చెప్పారు. సిమెంట్, ఇసుక, స్టీల్ బయట మార్కెట్లో ధరలు మండిపోతున్నాయి. ప్రభుత్వం మాత్రం పాత రేట్లనే కొనసాగిస్తుంది. అందుకే ఉపాధి హామీ పనులు కూడా నిలిచిపోయాయని ధర్మాన ప్రసాదరావు చెప్పారు. జగన్ వింటే వైసీపీ మంచికే. లేకుంటే ఎవరూ ఏం చేయలేరన్న రీతిలో ధర్మాన ప్రసాదరావు చెప్పడం విశేషం.

# సత్యసాయి బాబా 96వ జయంతి వేడుకలకు ముస్తాబైన పుట్టపర్తి

**వేణు గోపాల స్వామి రథోత్సవం తో ప్రారంభం కానున్న వేడుకలు**

**పట్టణంలో పండుగ వాతావరణం**

పుట్టపర్తి అనంతపురం జిల్లా ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం పుట్టపర్తిలో రేపటి నుంచి సత్యసాయి బాబా 96 వ జయంతి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. దీంతో పట్టణంలో సందడి వాతావరణం నెలకొంది. రేపు ఉదయం సత్యనారాయణ స్వామి పూజ అనంతరం వేణుగోపాల స్వామి రథోత్సవంతో వేడుకలు ప్రారంభం కానున్నాయి. ప్రత్యేక పూలతో వేణుగోపాలస్వామి రథాన్ని సర్వాంగ సుందరంగా సాయి సేవకులు అలంకరించారు. విద్యుత్ దీప కాంతులతో ప్రశాంతినిలయం మెరిసిపోతోంది. బాబా సమాధి దర్శనానికి నిత్యం పరిమిత సంఖ్యలో భక్తులను అనుమతించనున్నారు.పట్టణంలో పచ్చని తోరణాలు ఏర్పాటు చేసి విచ్చేసే భక్తులకు సత్యసాయి దర్శనం ఏర్పాట్లు పూర్తి చేశారు.వచ్చిన భక్తులు సత్యసాయి మహాసమారిని దర్శించుకొని వెళ్లేందుకు మాత్రవే ఏర్పాట్లు చేశారు.వసతి,క్యాంటీన్ సౌకర్యాలను అనుమతించలేదు ట్రస్ట్.గత రెండేళ్లుగా కరోనా కారణంగా వేడుకలు నిర్వహించకపోవడంతో ఈ ఏడాది వేడుకల నిర్వహణ ను ట్రస్ట్ ప్రతిష్టాత్మకంగా తీసుకొని అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఇప్పటికే సాయి భక్తులు సాయి సేవకులతో పుట్టపర్తిలో పండుగ వాతావరణం నెలకొంది. భజన గీతాలాపన తో పరిసర ప్రాంతాలు మార్మోగుతున్నాయి. గురువారం నుంచి ఈ నెల 23 వరకు ప్రతిరోజు వివిధ సాంస్కృతిక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

# ఏఈకి దేహశుద్ధి

విశాఖపట్నంనవంబర్ 18, (న్యూస్ పల్స్) లైంగిక వేధింపులకు పాల్పడుతున్న విశాఖ జిల్లా ఈపీడీసీఎల్ చోడవరం ఏఈకి.. సహోద్యోగిని, ఆమె కుటుంబీ కులు దేహశుద్ధి చేశారు.చోడవరం ఈపీడీసీఎల్ కార్యాలయానికి రెండు నెలల క్రితం సబ్ ఇంజనీర్గా ఓ మహి ళ బదిలీపై వచ్చారు.ఆమె వచ్చిననా టి నుంచీ మరో ఏఈ రామలిం గేశ్వర రావు అసభ్యంగా ప్రవర్తిస్తూ వేధింపు లకు పాల్పడుతున్నారు.పద్ధతి మార్చు కోవాలని ఆమె హెచ్చరించినా మార్పు లేదు. చివరికి ఆమె ఈ విషయం ఇం ట్లో చెప్పి.. తన కుటుంబ సభ్యులతో కలిసి కార్యాలయానికి వచ్చి ఏఈని నిలదీశారు.ఆయన నిర్లక్ష్యంగా సమా ధానం ఇవ్వడంతో బాధితురాలు, కుటుంబ సభ్యులు కార్యాలయంలోనే చితకబాదారు. ఏఈ వేధింపుల గురించి ఉద్యోగులకు వివరిస్తూ బాధితురా లు కన్నీరుమున్నీరయ్యారు. ఈసారికి క్షమించాలని కోరిన ఏఈ.. మళ్ళీ పద్ధతి మార్చుకోకపోవడంతో బాధితురాలు పోలీసులను ఆశ్రయించారు. ఈ వ్యవహారంపై విచారణ జరిపించి నింది తుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంస్థ ఉద్యోగులు, మాదిగ ఎంప్లాయీ స్ ఫెడరేషన్ నాయకులు డిమాండ్ చేశారు.

# నిరసన ర్యాలీ నిర్వహించిన టీడీపీ ఎమ్మెల్యేలు

అమరావతి నవంబర్ 18, (న్యూస్ పల్స్)ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు వీడాలంటూ టీడీపీ శాసన సభ్యులు నినాదాలు చేపట్టారు. నిరసన ప్రదర్శనలో భాగంగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, శాసనసభ్యులు బ్యానర్ పట్టుకుని అసెంబ్లీ వరకు పాదయాత్రగా వచ్చారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ భారంగా మారిన పెట్రో ధరలు తగ్గించాలని చంద్రబాబు డిమాండ్ చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపీలో పెట్రోల్, డీజిల్ ధరలు అత్యధికంగా ఉన్నాయన్నారు. జగన్ ప్రభుత్వం ప్రజలపై పన్నుల భారం వేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చెత్తపై పన్ను వేసిన చెత్త ప్రభుత్వం అంటూ టీడీపీ అధినేత మండిపడ్డారు. ప్రజావ్యతిరేక ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం కొనసాగిస్తామని అన్నారు. చెత్తపై పన్ను వంటి నిర్ణయాలు వెనక్కి తీసుకోవాలన్నారు. సామాన్యులు ఈ పాలనలో చితికి పోతున్నారని అన్నారు. విద్యుత్ చార్జీలు కూడా ఏపీలో ఎక్కవే అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

# అభివృద్ధిని అమ్ముకుంటున్న ప్రధాని

తిరుపతి నవంబర్ 18 బీజీపీ పాలనలో పెట్రోల్ , డీజీల్ , నిత్యావసర వస్తువుల ధరలు పెరగటం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని ఆరోపించారు కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్. కరోనా విపత్కర పరిస్థితుల్లో ప్రదాని మోదీ 16 వేల కోట్లు ఖర్చు చేసి రెండు విమానాలు కొనుగోలు చేశారు అని ఆయన ఆరోపించారు. ప్రదాని మోదీ దేశ అభివృద్ధిని అమ్ముకుంటున్నారని మండిపడ్డారు. భారత దేశంలో సోషలిజాన్ని అమ్మి క్యాప్టలిజాన్ని మోదీ ప్రోత్సహిస్తున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేసారు.ఏపీలో దొంగ నోట్లు వేయించుకుని వైసీపీ ఎన్నికల్లో గెలుస్తున్నారు అని చంద్రబాబు సొంత ఓట్లు కూడా వేయించుకోలేని పరిస్థితి ఏపీలో ఉంది అని అన్నారు. ఏపీలో 80 లక్షల ఎస్సీ,ఎస్టీ,ఓబీసీ,మైనార్టీ విద్యార్థులకు సంక్రాంతి లోపు స్కాలర్ షిప్ లు విడుదల చేయాలి అని డిమాండ్ చేసారు. ఎస్సీ ఫైనాన్స్ కార్పోరేషన్ వెంటనే పునరుద్ధరించాలి అని కోరారు. 2024 ఎన్నికల్లో కాపు సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని ముఖ్యమంత్రిని చేయాలి అని డిమాండ్ చేసారు.

# నెల్లూరులో ఉగ్రసోదాలు

నెల్లూరు నెల్లూరు జిల్లా నెల్లూరు నగరంలోని అరవింద్ నగర్ ప్రాంతంలో ఓ ఇంట్లో నేషనల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ బృందం తనిఖీలు .ఆ ఇంట్లో ఉన్న ముగ్గురు మహిళలు సమీపంలో ఉన్న ఓ ఆస్పత్రిలో కంప్యూటర్ డేటా ఆపరేటర్లుగా పనిచేస్తున్నారు . వారికి మావోయిస్టులతో సంబంధాలున్నాయన్న అనుమానంతో ఈ తనిఖీలు చేస్తున్నట్లు సమాచారం. .చైతన్య మహిళా సంఘం లో పని చేసిన ఇద్దరు మహిళలకు స్వయానా సోదరుడు రవి ఇటీవల మావోయిస్టు సెంట్రల్ కమిటీ టెక్నికల్ కమిటీ లో పనిచేస్తూ మృతిచెందడంతో ఎన్ఐఏ బృందాలు ఇక్కడకు చేరుకున్నట్లు సమాచారం. అయితే ఎన్ ఐఏ అధికారులు మీడియాను దగ్గరికి రానివ్వలేదు.

## రెండు ఆటోలు ఢీ?ఐదుమందికి గాయాలు

నెల్లూరు నెల్లూరు జిల్లా కోవూరు మండలం సాలు చింతల వద్ద ఆటో ప్రమాదం చోటు చేసుకున్నాయి.ఎదురెదురుగా వస్తున్న రెండు ఆటోలు ఢీ కొట్టడంతో ఆటోలో ప్రయాణిస్తున్న ఐదు మందికి గాయాలు అయ్యాయి.దీంతో వీరిని హాస్పి టల్ కి తరలించారు.కోవూరు నుండి నెల్లూరుకు వెళ్తున్న ఆటో నెల్లూరు నుండి కోవూరుకి వెళ్తున్న ఆటో ఎదురుగా వచ్చి డీ కొట్టింది.దీనిపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# కాశీపురం జంక్షన్లో అర్ధరాత్రి పూట వైఎస్సార్ విగ్రహం

**కోర్టు ధిక్కార చర్య పై కేసు నమోదు చేయాలి**

**టిడిపి నాయకుల డిమాండ్..**

విశాఖపట్నం నవంబర్ 18, (న్యూస్ పల్స్)ప్రజాస్వామ్యంలో రాజ్యాంగానికి విరుద్ధంగా వైసీపీ నాయకులు ప్రవర్తిస్తున్న తీరు పై తెలుగు తమ్ముళ్లు ఇది దోపిడి రాజ్యమా.. దొంగల రాజ్యమా... అంటూ వైసీపీ నేతల పనితీరు ద్వంద వైఖరికి మండిపడ్డారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని కాశీపురం వైసిపి నాయకులు అరాచకాలపై అధికారులు, పోలీసులు చర్యలు తీసుకోవాలని సర్పంచ్ ఆదిరెడ్డి వరలక్ష్మి సుధాకర్, మండల టిడిపి అధ్యక్షులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ డిమాండ్ చేశారు. కాశీపురం గ్రామం జంక్షన్లో పంచాయతీ అనుమతి లేకుండా స్థానిక వైసిపి నాయకులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి విగ్రహాన్ని సోమవారం అర్ధరాత్రి ఏర్పాటు చేయడంపై స్థానిక టిడిపి కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకపక్క జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్న మరొక పక్క కోర్టు ఆదేశాలను బేఖాతర్ చేసిన వైసీపీ నాయకుల పై కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అర్ధరాత్రి దొంగచాటున వైఎస్ విగ్రహం ఏర్పాటు చేసి ఆ మహనీయుని అవమానపరచడం సిగ్గుచేటన్నారు. అధికారుల అనుమతి పొంది విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుంటే మాకు అభ్యంతరం లేదన్నారు. స్థానిక సర్పంచ్, పంచాయతీ చట్టాన్ని కాదని ఎలా నిబంధనలకు విరుద్ధంగా విగ్రహం పెడతారని వైసిపి నాయకులు తీరుపై మండిపడ్డారు. జంక్షన్ కు ఆనుకుని ఉన్న ఖాళీ స్థలంలో బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని సర్పంచ్ ప్రయత్నం చేస్తున్నారని ఈలోపు ప్రజలకు,పాఠశాల విద్యార్థులకు ఆటంకం కలిగించే ఈ స్థలాన్ని కబ్జా చేసి దొంగచాటున విగ్రహం పెట్టడం అన్యాయమన్నారు. దీనిపై న్యాయ పోరాటం చేస్తాం తప్ప విగ్రహాలను తొలగించే సంస్కృతి మాది కాదన్నారు. గతంలో ఈ స్థలాన్ని కబ్జా చేశారని కోర్టులో కేసులు వేశామన్నారు.దీనికి సంబంధించిన పత్రాలను తహసిల్దార్, పోలీసులకు, ఆర్ అండ్ బి అధికారులకు అందజేశామన్నారు. దౌర్జన్యంగా విగ్రహం ఏర్పాటు చేస్తే సంబంధిత అధికారులు ఎవరూ పట్టించుకోలేదని, ఈ విషయంలో అధికారులు కూడా జైలుకు పోయే పరిస్థితి ఉందన్నారు. అంతకుముందు వైసిపి నాయకులు వ్యవహరించిన ప్రజావ్యతిరేక తీరుపై టిడిపి కార్యకర్తలు నినాదాలు చేశారు. ఇది దొంగల రాజ్యంమా..దోపిడీ రాజ్యంమా అంటూ నినదించారు. తమకు న్యాయం జరిగే వరకు పోరాడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఇదిలా ఉండగా అక్టోబర్ 26న కబ్జా స్థలంలో పునాదులు నిర్మించే సమయంలో కాశీపురంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సోమవారం అర్ధరాత్రి హఠాత్తుగా విగ్రహం నెలకొల్పడంతో పోలీసులు అప్రమత్తమై మంగళవారం తెల్లవారుజామున చోడవరం సీఐ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. గ్రామంలో ఎటువంటి గొడవలు జరగకుండా పోలీసులు చాకచక్యంగా వ్యవహరించారు. ఒకపక్క టిడిపి కార్యకర్తలు ఆందోళన చేస్తుండగా, మరోపక్క స్థానిక యువకులు వైయస్ విగ్రహానికి ముసుగు వేయడం గమనార్హం

# ఓటిఎస్ తో సంపూర్ణ గృహ హక్కు..

**మండల స్థాయి అధికారుల విసిలో జిల్లా కలెక్టర్ వి.విజయరామరాజు**

**జిల్లాలో వర్షపాతంపై అప్రమత్తంగా ఉండాలి**

కడప, నవంబరు 18 ప్రభుత్వం కల్పిస్తున్న వన్ టైం సెటిల్మంట్ (ఓటిఎస్) ద్వారా.. ప్రభుత్వ గృహ నిర్మాణ పథకం.. క్రింద ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు "సంపూర్ణ గృహ హక్కు" లభిస్తుందని జిల్లా కలెక్టర్ వి.విజయరామరాజు అన్నారు. బుధవారం స్థానిక విసి హాలు నుండి "జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం" వేగవంతం, వన్ టైం సెటిల్మంట్ (ఓటిఎస్) సదుపాయం, భారీ వర్షాల పట్ల అప్రమత్తం.. మొదలైన అంశాలపై... జిల్లా కలెక్టర్ వి.విజయరామరాజు మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా.. ఆయన మాట్లాడుతూ.. గృహ నిర్మాణ సంస్థ ద్వారా ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులు తమ ఇళ్లపై సర్వహక్కులు పొందడమే కాకుండా రిజిస్ట్రేషన్ కలిగిన దస్తావేజు పొందే సౌకర్యాన్ని ప్రభుత్వం హౌసింగ్ లబ్ధిదారులకు అందిస్తోందన్నారు. అర్హులైన లబ్ధిదారులు పథకాన్ని ఉపయోగించుకొని రుణ విముక్తి పొందాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ హౌసింగ్ పథకం ద్వారా.. జిల్లాలో 1983 సంవత్సరం నుంచి 2011 వరకు... 4,46,342 మంది గృహాలు నిర్మించుకుని లబ్దిపొందారన్నారు. ప్రస్తుతం అధికారులు 57% మేర సర్వే నిర్వహించి.. 2,52,567 మంది లబ్ధిదారులను గుర్తించి.. టాగ్ చేయడం జరిగిందన్నారు.ప్రస్తుతం ప్రభుత్వం నిర్ణయించిన వన్ టైం సెటిల్మంట్ (ఓటిఎస్) లేదా లబ్ధిదారులు పొందిన రుణం, వడ్డీ కలిపి ఏది తక్కువ అయితే దాన్ని మాత్రమే చెల్లించవచ్చని ఆయన స్పష్టం చేసారు. రుణం అనుభవిస్తున్న వారసులు కూడా ఈ పథకాన్ని ఉపయోగించుకోవచ్చన్నారు. అర్హులైన లబ్దిదారులు ఈ అవకాశాన్ని లబ్దిదారులు సద్వినియోగించుకుని.. "సంపూర్ణ గృహ హక్కు"ను పొందాలని తెలిపారు. లభిస్తుందని ఆయన చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో రూ.10 వేలు, పురపాలక ప్రాంతాల్లో రూ.15 వేలు, నగరపాలక సంస్థ ప్రాంతంలో రూ.20 వేలు ఏక మొత్తంలో చెల్లించాల్సి ఉంటుందని ఆయన వివరించారు. అందుకోసం కోసం రూ.10 లతో గ్రామ సచివాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకుంటే.. హక్కుదారులు/యాజమానుల పేరు మీద పట్టా పొందవచ్చాన్నారు. డిసెంబరు 1వ తేది నుండి జగనన్న సంపూర్ణ గృహ హక్కు పట్టాల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు.అందుకోసం జిల్లాలోని అన్ని మండలాలు, మున్సిపాలిటీల్లో నిర్దేశించిన లక్ష్యం మేరకు పురోగతి సాధించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అధికారులు మునిసిపల్ ప్రాంతాల్లో మరింత దృష్టి సారించాలని ఆయన ఆదేశించారు. ఈ పథకంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తూ.. స్థానిక ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యంతో ముందుకు సాగాలని ఆయన ఆదేశించారు. × ×జిల్లాలో వర్షపాతంపై అప్రమత్తంగా ఉండాలి :రాష్ట్రంలో అల్పపీడన ప్రభావంతో కురిసే భారీ వర్షాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ మండల స్థాయి అధికారులకు ఆదేశించారు. జిల్లాలోని రిజర్వాయర్లు, చెరువుల నీటిమట్టంపై ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ముందస్తు జాగ్రత్తగా.. వరద సహాయక చర్యలను సంసిద్ధం చేసుకోవాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక విసి హాలు నుండి.. జేసీలు గౌతమి (రెవెన్యూ), సాయికాంత్ వర్మ (అభివృద్ధి), ధ్యానచంద్ర (హౌసింగ్, సంక్షేమం), సహాయ కలెక్టర్ కార్తీక్, డిఆర్వో మాలోల, గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కృష్ణయ్య, డ్వామా పిడి, ఎపిఎంఐపీ పిడీలు యదుభూషన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, పంచాయతి రాజ్, ఇరిగేషన్, సంబందిత శాఖల ఇంజనీరింగ్ అధికారులు తదతరులు పాల్గొన్నారు.

# ఇకపై తెలంగాణ బియ్యం కొనం.. స్పష్టం చేసిన కేంద్రం!



హైదరాబాద్ : ఇకపై బాయిల్డ్ రైస్ కొనబోమని కేంద్ర ఆహార, వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ గురువారం స్పష్టం చేసింది. ప్రస్తుతం రబీ పంట సీజన్ ఇంకా ప్రారంభం కాలేదని, రబీ ధాన్యం సేకరణపై రాష్ట్రాలతో చర్చించాల్సి ఉందని పేర్కొంది. వచ్చే ఏడాది ఎంత బియ్యం సేకరించాలో నిర్ణయిస్తామని చెప్పింది. ఒక్కో రాష్ట్రం నుంచి ఒక్కో విధంగా డిమాండ్ ఉంటుందని, గత నిర్ణయాల మేరకు ఇప్పటి వరకు బాయిల్డ్ రైస్ సేకరించామని స్పష్టం చేసింది.ఇకపై బాయిల్డ్ రైస్ కేంద్రం కొనదని.. వరి, గోధుమ తక్కువ పండించాలని కోరుతున్నట్లు పేర్కొన్నది. ప్రస్తుతం దేశంలో సరిపడా బియ్యం, గోధుమ నిలువలు ఉన్నాయని.. ఇకపై నిలువ చేసే పరిస్థితి లేదని చెప్పింది. దేశీయ అవసరాలు, ఎగుమతుల మేరకు నిర్ణయం ఉంటుందని తెలిపింది. ఎగుమతి అవకాశాలను వరిగణలోకి తీసుకుంటున్నామన్న కేంద్రం.. ఎగుమతులకు కూడా కొన్ని పరిమితులు ఉంటాయని పేర్కొంది.ఈ సందర్భంగా రైతులు ప్రత్నామ్నాయ పంటలు వేయాలని సూచించింది. నూనె, పప్పు ధాన్యాల పంటలు ఎక్కువగా సాగు చేయాలని, అన్ని రాష్ట్రాలకు ఇదే సూచనలు చేస్తామంది. రాష్ట్రాలు సేకరించేంత వరకే పరిమితం కావాలని సూచించింది. గతంలో తెలంగాణ నుంచి 60లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకు, 40లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సేకరించాలని నిర్ణయించినట్లు పేర్కొంది. రాష్ట్రాలతో చర్చించిన తర్వాత ధాన్యం, బియ్యం సేకరణ జరుగుతున్నట్లు ఆహార, వినియోగదారుల మంత్రిత్వ శాఖ వివరించింది. ప్రస్తుతం దిగుమతి చేసుకునే ఆయిల్, పప్పు ధాన్యాలు, ఇతర విషయాలపైనే ఎక్కువ దృష్టి పెడుతున్నట్లు స్పష్టం చేసింది.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించండి

**కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్**

మచిలీపట్నం నవంబర్ 18 ప్రభుత్వ పాఠశాలల్లో జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో మెనూ తప్పనిసరిగా పాటించాలని కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎ. మాధవీలత సూచించారు. గురువారం ఆమె మచిలీపట్నం చిలకలపూడి శ్రీ పాండురంగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలుతీరును పరిశీలించేందుకు ఆకస్మిక తనిఖీ చేపట్టారువిద్యార్థులతో ఆమె నేరుగా మాట్లాడి మధ్యాహ్న భోజన నిర్వహణ గురించి పలువురు విద్యార్థిని విధ్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం భోజనాన్ని, స్టాక్ రూమ్‌ను పరిశీలించారు. మెనూ సక్రమంగా అమలు చేయాలని, నాణ్యమైన భోజనం అందించాలని ఏజెన్సీ కార్మికులకు ఉపాధ్యాయులకు ఈ సందర్భంగా ఆమె సూచించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, ఈ రోజు మెనూ ప్రకారం కిచిడి , గుడ్డు , టమాటో చట్నీ పిల్లలకు భోజనంలో అందించాల్సి ఉందని, అయితే కిచిడిలో పెసరపప్పు శాతం చాలా తక్కువుగా ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. అలాగే, ఈ పాఠశాలలో అత్యల్ప సంఖ్యలో విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేస్తున్నట్లు గమనించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకంను ఏ ఒక్కరూ నీరు కార్చడం సబబు కాదన్నారు. ముఖ్యమంత్రే స్వయంగా రూపొందించిన పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాల జాబితా ప్రకారం పిల్లలకు మంచి పౌష్టికాహారం అందించాలని, బడి మధ్యలో మానివేసి విద్యార్థులను ఉత్తమమైన విద్య అందించాలనే లక్ష్యంతో తపిస్తున్నారని జె సి అన్నారు. ప్రధానోపాధ్యాయులు, మిగిలిన ఉపాధ్యాయులు వంట ఏజెన్సీలు ఏ విధంగా ఆహారాన్ని తయారుచేస్తున్నారో ప్రతిరోజూ తప్పక పర్యవేక్షించాలన్నారు. ఆహారం సరిగా వండని కారణంగా చిలకలపూడి శ్రీ పాండురంగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం వంట ఏజెన్సీను తమ పద్ధతి మార్చుకోమని ఆఖరిసారిగా హెచ్చరిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. పాఠశాలలో మెనూ అమలుపై వివరాలను జగనన్న గోరుముద్ద యాప్‌లో హెచ్ఎంలు అప్‌లోడ్ చేస్తే ఆ వివరాలు సిఎం డ్యాష్‌బోర్డులో కనిపిస్తాయని తెలిపారు. వాటి ఆధారంగా పథకం అమలును స్వయంగా ముఖ్యమంత్రి సమీక్షిస్తారనే విషయాన్ని గుర్తు ఉంచుకోవాలన్నారు. సచివాలయం పరిశీలన ...

అనంతరం జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎ. మాధవీలత 5 వ డివిజన్ లోని సచివాలయంను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సచివాలయం పరిధిలో ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల అమలు తీరును పరిశీలించి స్థానిక సిబ్బందికి పలు సూచనలు జారీ చేశారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా త్వరితగతిన సేవలు అందించాలని ఆమె సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన వేళల్లో సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. బయోమెట్రిక్ అటెండెన్స్ వివరాలు, ఈ సర్వీసెస్, స్పందన ఫిర్యాదులు తదితర అంశాలపై ప్రధానంగా దృష్టి సారించాలన్నారు.వాలంటీర్లు అందరూ బాధ్యతతో పని చేయాలని సూచించారు గ్రామ సచివాలయం పకడ్బందీగా నిర్వహిం చాలని ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం ఆర్డీవో ఎన్ ఎస్ కె ఖాజావలి , మచిలీపట్నం తహశీల్దార్ సునీల్ బాబు, ఎంఇఒ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులఉద్యమానికి పూర్తి మద్దతు

**వై వి బి రాజేంద్ర ప్రసాద్**

విజయవాడ నవంబర్ 18, (న్యూస్ పల్స్ఎయిడెడ్ కళాశాలల ప్రయివేటీకరణను నిరసిస్తూ జీణడబణ కాలేజీ ప్రాంగణంలో విద్యార్థి సంఘాలఆధ్వర్యంలో ఆందోళన చేస్తున్న పలువురు విద్యార్థులను పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలుసుకున్న శాసనమండలి మాజీ సభ్యులు వై వి బి రాజేంద్ర ప్రసాద్ అక్కడకు చేరుకుని పోలీసులు మరియు కాలేజీ ప్రిన్సిపల్ తో చర్చించి విధ్యారుల పై ఇచ్చిన కంప్లైంట్ ఉపసంహరింపజేసిఅరెస్టయిన విద్యార్థులను విడుదల చేయించడం జరిగింది .అనతరం రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఎయిడెడ్ పాఠశాలలు మరియు కాలేజీల పై ప్రభుత్వం తీసుకొచ్చిన జి ఓ లను వెంటనే ఉపసంహరించు కావాలని ప్రభుత్వవిధానాల వల్ల బడుగు బలహీన వర్గాల విద్యార్థులు నష్టపోతున్నారనీ ఉద్యమం చేస్తున్న విద్యార్థులకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. విద్యార్థులతో రాజేద్రప్రసాద్ మాట్లాడుతూ ఉద్యమం శాంతి యుతంగా గా నిర్వహించాలని తను కూడా విద్యార్థి ఉద్యమాలతోనే ఈ స్థాయికి వచ్చానని ఆవేశాలకు పోయి కాలేజీ ఆస్తులకు నష్టం కలిగించే వద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ అజ్మతుల్లా,బూరెల నరేష్, జంపాన తేజా సిగతాపు ప్రసాద్ విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# .ఆయేషా మీరా హత్య కేసు.. సత్యంబాబు సంచలన ఫిర్యాదు

విజయవాడ నవంబర్ 18, (న్యూస్ పల్స్గతంలో సంచలనంరేపిన బీఫార్మసీ విద్యార్థిని అయేషా మీరా హత్య కేసులో సత్యంబాబు నిర్దోషిగా విడుదలైన సంగతి తెలిసిందే. ఆయన తనకు న్యాయం జరగలేదంటూ జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ను ఆశ్రయించారు. దీనిపై కమిషన్ గురువారం ఢిల్లీలో విచారణ జరిపింది. అయేషా కేసులో విజయవాడ పోలీసులు సత్యంబాబును అరెస్ట్ చేశారు. ఆయన ఏకంగా తొమ్మిదేళ్లు జైలు శిక్ష అనుభవించారు. 2017లో హైకోర్టు ఆయనను నిర్దోషిగా తేల్చడంతో జైలు నుంచి విడుదలయ్యారు.సత్యంబాబును నిందితుడిగా చూపించిన అప్పటి పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం అతడికి నష్టపరిహారం ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. ఈ రెండూ అమలుకాని పక్షంలో జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషను ఆశ్రయించవచ్చని తీర్పులో తెలిపింది. అయితే సత్యంబాబుకు రూ.10 లక్షలు, రెండు ఎకరాల భూమి, ఇల్లు మంజూరు చేశామని హైకోర్టు తీర్పు తర్వాత కృష్ణా జిల్లా అధికారులు ప్రకటించారు. ఈ మూడు ఇప్పటి వరకు తనకు అందలేదని జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్కు ఇచ్చిన ఫిర్యాదులో సత్యంబాబు ప్రస్తావించారు. సత్యంబాబుతోపాటు దళిత సంఘాల ప్రతినిధులు, పౌరహక్కుల సంఘం నేతలు ఇప్పటికే ఢిల్లీకి చేరుకున్నారు. విచారణకు హాజరుకావాలని విజయవాడ పోలీసులకు కమిషన్ నోటీసులు జారీ చేసింది. ఒక ఏసీపీని విచారణ నిమిత్తం అధికారులు ఢిల్లీకి పంపారు. ఈ వ్యవహారంపై కమిషన్ ఎలా స్పందిస్తుందన్నది ఆసక్తికరంగా మారింది.

# బుగ్గవంక వరదల్లొ కొట్టుకుపోయిన ఎద్దుల బండి రైతు ను ఆదుకొవాలి

కడప నవంబర్ 18 కడప లో గురువారం పాలం పల్లె బైపాస్ రోడ్డు వద్ద 'పాలం పల్లె - రాచినాయపల్లి బుగ్గవంక లోలెవెల్ బ్రిడ్జిపై ఎద్దుల బండి వెళుతుండగా ఒక్కసారిగా నీటి మట్టం పెరగడంతో ఎద్దుల బండి కొట్టుకు పోగా, రైతు ప్రాణాలతో బయట పడ్డాడు. కడప నగరం 50వ డివిజన్, పాలంపల్లె రూకవారిపల్లె గ్రామానికి చెందిన పాలెంపల్లి వీరశేఖర్ రెడ్డి అనే రైతు వ్యవసాయ పనులు ముగించుకుని వస్తుండగా ఎద్దుల బండి కొట్టుకుపోయి పెద్ద ఎత్తున నష్టపోయారన్నారు, జిల్లాలో ఎడతెరపిలేని భారీ వర్షాల వల్ల లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి నదీ పరివాహక ప్రాంతాలు పంటలన్నీ మునకకు గురి అయ్యాయని, చేతికొచ్చిన పంటలు చేలోనే నేలమట్టమయ్యాయి అని, సాగు చేసిన పంటలు సగంలోనే దెబ్బతిన్నాయని అన్నారు, ప్రభుత్వం తక్షణం నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎస్ శివ శంకర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, బాధిత రైతు వీర శేఖర్ రెడ్డి, కొండయ్య, ఓబులేసు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వలరాజు, శివ, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బిచ్చగాడి అంతిమయాత్రకు ఊరూ-వాడా కదిలిన జనం

బెంగళూర్ నవంబర్ 18 అంతిమ సంస్కారం.. ఇది జీవితంలో చివరి ఘట్టం. ముఖ్యమైన ఘట్టం. మన పుట్టుక ఎలా ఉంది.. మధ్యలో ఎలా బ్రతికాం అన్నది కాదు.. చివరి శ్వాస వదిలేసినప్పుడే ఆ మనిషి విలువ తెలుస్తుంది. ఇక్కడ ధనిక, బీదా అనే తేడా ఉండదు. ధనం ఉన్నవారికి కాస్త గ్రాండ్ అంతిమ వీడ్కోలు పలికితే, బీద వారు వారు స్థాయికి తగ్గట్టే ఆ తుది ఘట్టాన్ని పూర్తి చేస్తారు. మరి ఎటుకాని బిచ్చగాళ్లు మరణిస్తే వారిని మున్సిపల్ సిబ్బందే తమ వాహనంలో తరలించి అంత్యక్రియలు నిర్వహిస్తారు. ఫలానా బిచ్చగాడు చనిపోయాడంటే సాధారణంగా జనం కూడా పెద్దగా పట్టించుకోరు. కానీ ఒక యాచికుడ్ని ఊరంతా సొంతం చేసుకుంది. అతని అంతిమయాత్రలో అడుగులో అడుగై నడిచింది. అతని అమాయకపు నవ్వును గుర్తు చేసుకుంటూ కన్నీరు పెట్టుకుంది. అతన్ని గుండెల్లో పెట్టుకుని ఘనంగా వీడ్కోలు పలికింది. వివరాల్లోకి వెళితే.. కర్ణాటకలోని విజయనగర జిల్లాలోని హావినహడగలిలో హుచ్చబస్య అనే యాచకుడు మరణించాడు. అతని మృతిని తెలుసుకున్న హావినహడగలి జనం శోక సంద్రంలో మునిగిపోయారు. అంతేకాదు అతని అంతిమయాత్రను ఎంతో ఘనంగా చేయాలని నిర్ణయించుకుని పెద్ద ఎత్తున ఊరేగింపుగా అంతిమ యాత్ర చేశారు. ఈ అంతిమ సంస్కారంలో ప్రజలు తమకు తాముగా స్వచ్ఛందంగా పాల్గొనడం విశేషం. హుచ్చబస్య పట్టణంలో ఎన్నో ఏళ్లుగా నివశిస్తున్నాడు. దివ్యాంగుడైన అతను పట్టణంలో ప్రతి ఒక్కరికి హుచ్చబస్య గురించి బాగా సుపరిచితుడు. అందర్ని పలకలరిస్తూ కేవలం రూపాయి మాత్రమే యాచించి తీసుకునేవాడు. అంతకంటే ఎక్కువ ఇస్తే తీసుకునేవాడు కాదు. అదేంటో సాధారణంగా ఎవరైనా బిచ్చగాడు కనిపిస్తే అసహ్యించుకునే సందర్భాలే ఎక్కువ కానీ హచ్చబస్యకు రూపాయి ధర్మం చేయడం వలన మంచి జరుగుతుందని అక్కడి ప్రజల భావన.. అందుకే హచ్చబస్య కనిపిస్తే రూపాయి ఇచ్చేసేవారు అక్కడి ప్రజలు. ఇక ఆలయాల్లో లేదా స్కూళ్లలో తలదాచుకునేవాడు. అయితే, ఇటీవల అతను రోడ్డు ప్రమాదానికి గురికావడంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. దాంతో స్థానిక ప్రజలు కన్నీరు పెట్టుకున్నారు. ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ఎవరు కనిపించినా పేరుపెట్టి పిలిచి రూపాయి ధర్మం అడిగి తీసుకునేవాడట హచ్చబస్య. ఆయన్ను అక్కడ అంతా అదృష్ట బస్య అని పిలుచుకునేవారు. ఒక బిచ్చగాడు మరణంలో అశేషమైన జనాన్ని సంపాదించుకోవడం చర్చనీయాంశమైంది.

# ఎయిడెడ్ విద్యాసంస్థల ప్రయివేటీకరణ ఆపాలి

ఎమ్మిగనూరు నవంబర్ 18( విభారె) పట్టణంలో పేద, మధ్య తరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్న ఎయిడెడ్ విద్యాసంస్థలను ప్రయివేటు పరం చేయాలనే నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలనీ శాంతియుత అసెంబ్లీ ముట్టడి చేసిన విద్యార్థి నాయకులను అరెస్టును డి ఎస్ ఎస్ గా తీవ్రంగా ఖండిస్తున్నాం స్థానిక ఎమ్మిగనూరు పట్టణం డిగ్రీ కళాశాల నందు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశాని ఉద్దేశించిడెమోక్రటిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ డి ఎస్ ఎఫ్ ఎమ్మిగనూరు తాలూకా కార్యదర్శి నరసింహ మాట్లాడుతూ... ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా నాణ్యమైన విద్యను అందిస్తున్నాయాని అలాంటి ఎయిడెడ్ విద్యాసంస్థలను రాష్ట్ర ప్రభుత్వం ప్రయివేట్ పరం చేయాలని చూడటం

### డి ఎస్ ఎఫ్విద్యార్థి నాయకుల అరెస్ట్ చెయ్యడం సిగ్గు చేటు

సరికాదని వారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎయిడెడ్ విద్యాసంస్థల భాధ్యతలనుండి తప్పుకోవాలని చూడటం సిగ్గుచేటని వారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఎయిడెడ్ విద్యాసంస్థల ప్రవేటికరణను ఆపాలని జీఓ నెంబర్ 35 ను తక్షణం రద్దు చేసి, ఎయిడెడ్ విద్యాసంస్థలలో అడ్మిషన్స్ కి అనుమతి ఇచ్చి ఎయిడెడ్ విద్యాసంస్థలను కాపాడాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులతో కలిసి ఆందోళనలలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీను అశోక్ జావీద్ సూరి రాజు తదితరులు నాయకులు పాల్గొన్నారు

## మా శాఖ పనులు మాత్రమే అప్పగించండి

### పంచాయతీ కార్యదర్శులు

కౌతాళం నవంబర్ 18( విభారె) మా శాఖ పనులు మాకు మాత్రమే అప్పగించాలని ఇతర శాఖల పనులు హౌసింగ్ వ్యాక్సినేషన్ వీటివల్ల చాలా ఒత్తిడికి గురవుతున్నామని పంచాయతీ కార్యదర్శులు మనో వేదన ఎంపీడీవో సూర్యనారాయణకు తెలియజేశారు గురువారం ఎంపీడీవో కార్యాలయంలో మాట్లాడుతూ పని భారం పెరిగిపోయిందని సచివాలయ బాధ్యతలు దయచేసి మాకు తప్పించాలని ఇబ్బంది సహకరించరాని ఆర్థిక భారం పెరిగిపోయిందని సెలవు దినములలో ఇతర శాఖ పనులు వలన మా కుటుంబ సభ్యులతో బాధ్యతలు నిర్వహించలేక పోతున్నామని సమయపాలన లేనందువలన తీవ్రమైన ఒత్తిడికి ఆందోళన చెందుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సూర్యనారాయణకు వినతిపత్రాన్ని అందించారు. వెంటనే స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## శ్రీ మఠం ఆధ్వర్యంలో కార్తీక వన భోజనం

### మూల రాములకు విశేష పూజలు

మంత్రాలయం నవంబర్ 18( విభారె) కార్తీక మాసంలో కార్తీక చతుర్దశి సందర్భంగా శ్రీ మఠం ఆధ్వర్యంలో పీఠాధిపతులు కార్తీక వన భోజన కార్యక్రమాన్ని శ్రీ అభయాంజనేయ సన్నిధానం ఆవరణలో నిర్వహించారు. అభయాంజనేయ స్వామి ఆలయం పక్కన వనంలో ఉన్న ఉసిరి వృక్షం దగ్గర మూలరాములకు విశేష పూజలు నిర్వహించారు. యజ్ఞయాగాదులు క్రతువులు నిర్వహించి మూల రాములకు మంగళహారతులు నిర్వహించారు. భక్తులకు ఫల మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు.

## గ్రంథాలయంలో చిత్రలేఖనం పోటీలు

తుగ్గలి నవంబర్ 18( విభారె) 54 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని మండల కేంద్రమైన తుగ్గలిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు.గురువారం రోజున హైస్కూల్ నందు తుగ్గలి శాఖ గ్రంథాలయ అధికారి రామ్ కుమార్ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు.ఈ పోటీలలో హై స్కూల్, కస్తూరిబా పాఠశాల మరియు నోవి స్కూలు విద్యార్థిని విద్యార్థులు చురుగ్గా పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులకు 20 తేదీన బహుమతులు ప్రదానం చేయనున్నట్లు ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హై స్కూల్,కస్తూరిబా పాఠశాల,నోవి స్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రాలయంలో జిన్నింగ్ అండర్ ప్రస్సింగ్ కాటన్ మిల్లు ప్రారంభం

### పూజలు చేసి ప్రారంభించిన పీఠాధిపతులు

మంత్రాలయం నవంబర్ 18( విభారె) మంత్రాలయంలో జిన్నింగ్ అండ్ ప్రెస్సింగ్ కాటన్ యూనిట్ ను పీఠాధిపతులు శ్రీ సుబుధేంద్ర తీర్థులు పూజలు చేసి ప్రారంభించారు. పూజారి వ్యాస రాజ స్వామి కుటుంబ మంత్రాలయం శివారులోని అభయాంజనేయ స్వామి ఆలయం వెనుక దాదాపు రెండున్నర ఎకరాల స్థలంలో కాటన్ యూనిట్ ను నిర్మించారు. గురువారం ప్రారంభ కార్యక్రమంలో మఠం పీఠాధిపతులు శ్రీ సుబుధేంద్ర తీర్థులు విశేష పూజలు నిర్వహించి ప్రారంభించారు. మంత్రాలయంలో పారిశ్రామికీకరణకు కు అంకురార్పణ జరగడం శుభపరిణామం అని అన్నారు. ఈ పరిశ్రమ వల్ల నిరుద్యోగులకు ,కూలీలకు ఉద్యోగ కల్పన కల్పించినట్లు అవుతుందని పూజారి వ్యాసరాజ స్వామిని పీఠాధిపతులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పూజారి వ్యాసరాజ స్వామి కుటుంబ సభ్యులు వెంకటేష్ స్వామి, పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు మంత్రాలయం చుట్టుపక్కల గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# తేనెతుట్టెను ఎలా వదిలించుకోవాలి



మనింటి దగ్గర తేనెతుట్టెను చూసినప్పుడు, దాన్ని వెంటనే తీసేయాలని ప్రయత్నిస్తాం, ఎందుకంటే తేనెటీగలు మన చుట్టూ ఉండటం అపాయకరం. కాకపోతే మనం గుర్తుంచుకోవాల్సింది ఏంటంటే తేనెటీగలు వాతావరణంలో బ్యాలెన్స్ కి, మొక్కల పరాగ సంపర్కానికి, ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనవి. మనం రోజూ తినే కాయగూరలు, పళ్ళు తేనెటీగల కారణంగానే తయారవుతాయి. మీరు ఈ కింది చిట్కాలని ఉపయోగించి తేనెటీగలను చంపకుండా తేనెతుట్టెను తీసేయవచ్చు.తేనెతుట్టెను అలా వదిలేయకండి,ఎందుకంటే అలా వదిలేస్తే కొద్దిసేపట్లో మీ ఇంటి ముందు మొత్తం తేనెటీగల ఇల్లుగా మారిపోతుంది.అది మీ కుటుంబానికి, పెంపుడు జంతువులకే కాదు, పక్కింటి వాళ్ళకి కూడా చాలా హానికరం.ఇది వినటానికి చాలా భయంగా అన్పిస్తుంది. కానీ కొన్ని విషయాలను గమనిస్తూ, కొన్ని పద్ధతులు పాటిస్తే తేనెటీగలను చంపకుండా తేనెతుట్టెను సులభంగా తొలగించవచ్చు.ముందు తేనెతుట్టె ఎక్కడుందో సరిగ్గా వెతకండిముందు తేనెతుట్టె ఎక్కడుందో సరిగ్గా వెతకండిమీరు సులభంగానే మీ చుట్టుపక్కల తేనెతుట్టె ఎక్కడుందో కనిపెట్టవచ్చు. మీ ఇంట్లో ఒకటో లేదా రెండు తేనెటీగలు కన్పిస్తే,చుట్టుపక్కల ఎక్కడో దగ్గర్లోనే తేనెతుట్టె కూడా ఉంటుంది. ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా తేనెతుట్టెను తీసేయటం చాలా ముఖ్యం. కావాల్సిన పనిముట్లను అమర్చుకుని తేనెటీగలను వెతకండి,చంపొద్దు.తేనెటీగల సంరక్షకుడి సాయం తీసుకోండితేనెటీగల సంరక్షకుడి సాయం తీసుకోండిస్థానికంగా తేనెటీగలను పట్టుకొని వ్యాపారానికి వాడే సంరక్షకుల సాయం తీసుకోండి. ఈ సర్వీసు మీకు ప్రొఫెషనల్ పెస్ట్ కంట్రోల్ కంపెనీల ద్వారా దొరుకుతుంది. తేనెటీగల కీపర్ తేనెటీగలను చంపకుండా వాటిని తీసేసి పరాగ సంపర్కానికి, తేనెకోసం, మైనం కోసం వాడతారు. చాలామటుకు వివిధ కంపెనీలు తేనెతుట్టెలను ఉచితంగానే తొలగిస్తాయి, అందుకని మీకు తేనెతుట్టె కన్పిస్తే వెంటనే స్థానిక లిస్టింగ్స్ చెక్ చేయండి.తేనెటీగలకి పొగపెట్టండితేనెటీగలకి పొగపెట్టండితేనెతుట్టెల నుండి తేనెటీగలను బయటకి తొలగించటానికి మనం పొగ, అగరుబత్తిని వాడవచ్చు. వీటిని సాధారణంగా తేనెను కలెక్ట్ చేయాలనుకున్నప్పుడు తేనెతుట్టెలపై వాడతారు. పొగ,అగరుబత్తి వాడితే తేనెటీగలు నెమ్మదిగా తేనెతుట్టెను ఖాళీ చేస్తాయి. ఒకసారి తేనెతుట్టె ఖాళీ అయిందంటే, నెమ్మదిగా దాన్ని తొలగించవచ్చు. తేనెను పోగేసి, ఇంకా ఏమన్నా మిగిలితే కడిగేస్తే మళ్ళీ తేనెటీగలు ఆ ప్రదేశానికి ఆకర్షించబడవు.తేనెతుట్టె కింద రాత్రిపూట కాగితం లేదా కట్టెను కాల్చి పెట్టండితేనెతుట్టె కింద రాత్రిపూట కాగితం లేదా కట్టెను కాల్చి పెట్టండిమీరుండే చోట తేనెతుట్టె కన్పిస్తే,మీరు సాయంత్రం లేదా రాత్రిపూట దాని కింద కాగితం లేదా కట్టె ముక్కను కాల్చి పెడితే తేనెటీగలు పారిపోతాయి.తేనెటీగలు వాటి ఇంటికి చేరేసమయానికి పూర్తిగా డ్రస్ చేసుకుని వెళ్ళి కాల్చేసిరండి. తేనెటీగలకి దాక్కునే ప్రదేశాలు వదలకండి, లేకపోతే తప్పించేసుకుని మళ్ళీ వచ్చేస్తాయి.తేనెటీగలని ఆకర్షించే వస్తువులను తీసేయండితేనెటీగలని ఆకర్షించే వస్తువులను తీసేయండితేనెటీగలు నీళ్ళు లీకవుతున్న ట్యాంకులు, తెరచివున్న ఫౌంటేన్లకి ఎక్కువ ఆకర్షించబడతాయి. అందుకని తేనెటీగలు ఎక్కువ ఆకర్షించబడే ప్రదేశాలను, వస్తువులను తీసేయండి. తేనెటీగలను ఒక్కరోజు కూడా సౌకర్యవంతంగా ఉండేట్లు చూడద్దు లేకపోతే అవి ఎప్పటికీ అక్కడనుంచి కదలవు. తేనెతుట్టెను పూర్తిగా నాశనం చేసేయండి

, అప్పుడే వాటికి ఆ ప్రదేశంలో ఉండటం కష్టమని అర్థమవుతుంది.తేనెతుట్టెను తీసేయడానికి మంచి సమయంతేనెతుట్టెను తీసేయడానికి మంచి సమయంమీరు బాగా పెరిగిన తేనెతుట్టెను నాశనం చేయటానికి మంచి సమయం వసంతకాలం ప్రారంభం లేదా చలికాలం చివరన. అదే తేనెతుట్టెను తీసేయటానికి మంచి సమయం ఎందుకంటే ఎక్కువ తేనెటీగలు ఉండవు. తేనెటీగలు పొద్దున్నే,సాయంకాలం తేనెతుట్టెలో విశ్రాంతి తీసుకుంటాయి. క్రిమిసంహారకాన్ని తుట్టెకి రాసి ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా తీసేయండి.మీకు అలర్జీ ఉంటే ఎవరైనా నిపుణుడిని పిలవండిమీకు అలర్జీ ఉంటే ఎవరైనా నిపుణుడిని పిలవండిమీకు అలర్జీ లేదని నిర్ధారించుకున్నాకే ఇందులో దిగండి, ఎందుకంటే మీకు అలర్జీ ఉంటే తేనెటీగ కుడితే దాని విషం మీకు తీవ్ర ఆరోగ్య సమస్యలైన శ్వాస ఆడటం కష్టమవటం,వాంతులు మొదలైనవి రావచ్చు. ఇవి అలర్జీ ఉన్నవారికి ప్రాణాంతకం కావచ్చు. ఆ కేసులో తప్పకుండా నిపుణుడిని పిలవడం మంచిది.తేనెతుట్టెను వదిలించుకోటానికి సబ్బునీళ్ళుతేనెతుట్టెను వదిలించుకోటానికి సబ్బునీళ్ళుతేనెతుట్టె బయట భాగాన్ని ఎవరైనా సులభంగా సబ్బునీళ్లతో కరిగించవచ్చు. ఒక భాగం లిక్విడ్ డిష్ సోప్ ను నాలుగు భాగాల నీళ్ళతో స్ప్రే బాటిల్లో కలిపి తేనెతుట్టెపై స్ప్రే చేయండి. దీన్ని పాటిస్తే మనం తేనెతుట్టెను కొంతవరకు నాశనం చేయవచ్చు.సరిగ్గా తయారవండిసరిగ్గా తయారవండితేనెతుట్టెను తీయడానికి వెళ్లటానికి,మీరు సరిగ్గా తయారవటం ముఖ్యం. లేత రంగు బట్టలు, మెత్తగా ఉన్నవి వేసుకోండి లేకపోతే తేనెటీగలు వేగంగా మారిపోతాయి. మరీ పల్చని బట్టలు వేసుకోవద్దు లేకపోతే తేనెటీగలు కుడితే మచ్చలు పడిపోతాయి.మందపాటి గ్లోవ్స్,తలకి హెల్మెట్ లాంటిది పెట్టుకోండి, తేనెటీగల నుండి రక్షణ లభిస్తుంది.


# 'బతికేయ్ హాయిగా' అంటున్న రాజ్ తరుణ్!




రాజ్ తరుణ్ హీరోగా 'అనుభవించు రాజా' సినిమా రూపొందింది. 'ఉయ్యాలా జంపాలా' సినిమాతో ఆయనను ఇండస్ట్రీకి పరిచయం చేసిన అన్నపూర్ణ స్టూడియోస్ వారు ఈ సినిమాను నిర్మించారు. శ్రీనివాస్ గవిరెడ్డి ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. 'అనుభవించు రాజా' అనే టైటిల్ ఈ సినిమా కంటెంట్ ఏమిటనేది చెప్పేస్తుంది. జీవితం చాలా చిన్నది .. అనుభవించవలసింది చాలా ఉన్నది .. అనవసరంగా కాలం వృథా చేయకోయ్ అనే కాన్సెప్టుతో ఈ సినిమా రూపొందింది. ఈ సినిమా నుంచి ఇంతవరకూ వచ్చిన ప్రచార చిత్రాలు ఈ విషయాన్నే చెప్పాయి.ఇది గ్రామీణ నేపథ్యంలో నడిచే ఒక విలాస పురుషుడి కథ .. జల్సారాయుడి కథ. హీరో చాలా శ్రీమంతుడు .. తరగని ఆస్తి .. సరదాలలో తేలిపోవాలనే ఆరాటం. ఆ ప్రయత్నాల్లో భాగంగా కోడి పందాలు .. ఎడ్ల పందాలు .. పేకాట .. మందు .. మగువ .. ఇలా పల్లెల్లో అందుబాటులో ఉండే అన్ని సుఖాలను అనుభవించాలనే తాపత్రయంతో హీరో ఉంటాడు. అలాంటి హీరో జీవితంలో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయి అనే మలుపులతోనే ఈ కథ నడుస్తుంది. తాజాగా ఈ సినిమా నుంచి ఒక పాటను రిలీజ్ చేశారు."బతికేయ్ హాయిగా .. ఇది మళ్లీ మళ్లీ రాదుగా ప్రతిదీ అంతలా భూతద్దంలో నుంచి చూడక .. నచ్చితే కలిపేసుకుపోరా .. వదులుకోక ఏ ఒక్కరినీ ఏయ్ నువ్వు సర్దుకుపోరా నచ్చకున్నా గాని" అంటూ ఈ పాట సాగుతోంది. ఈ జనరేషన్ కి కనెక్ట్ అయ్యే పాటనే ఇది. "చుట్టూ ఒకసారి చూడు .. ఎవడూ సుఖపడుతూ లేడు .. నీలాగే వాడు కూడా తడబడుతున్నాడు".. "సరదాగా పలకరిస్తే చివురునవ్వే చిలకరిస్తే .. వద్దంటూ ఎవ్వడైనా దూరంగుంటాడా" అనే పంక్తులను భాస్కర్ భట్ల బాగా రాశాడు. సర్దుకుపోతే జీవితం సరదాగా సాగిపోతుందనే సందేశమే ఈ పాట.తేలికైన పదాలతో భాస్కర్ భట్ల చేసిన పద ప్రయోగాలు బాగున్నాయి. గోపీ సుందర్ బీట్ చాలా బాగుంది .. ఈ జనరేషన్ కి ఒక విషయాన్ని ఎంత తేలికగా ..ఎంతబాగాచెప్పాలోఅంత బాగా ఆయన ట్యూన్ చేశాడు. ఈ పాటను అలవోకగా పాడేస్తూ దీపు మరింతగా ఆకట్టుకునేలా చేశాడు. ఈ మధ్య కాలంలో సంగీతం .. సాహిత్యం పరంగా సమపాళ్లలో సాగిన పాటగా దీనిని గురించి చెప్పుకోవచ్చు. ఇంతవ రకూ వరకూ గ్రామీణ నేపథ్యంలో చూపిస్తూ వచ్చిన రాజ్ తరుణ్ నిఈసాంగ్ లో పట్నంలో జాబ్ చేస్తున్నట్టుగా చూపించి .. సినిమాపై మరింత ఆసక్తిని పెంచారు. త్వరలోనే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. కొంతకాలంగా సరైన హిట్ కోసం వెయిట్ చేస్తున్న రాజ్ తరుణ్ నిరీక్షణ ఈ సాంగ్ తో ఫలిస్తుందేమో చూడాలి




# 'గెలిస్తే చరిత్రలో ఉంటావ్'.. చరణ్ వాయిస్ తో అలరిస్తోన్న 'గని' టీజర్..!




మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా "గని" అనే స్పోర్ట్స్ డ్రామా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. కిరణ్ కొర్రపాటి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను అల్లు వెంకటేష్ – సిద్దు ముద్ద సంయుక్తంగా నిర్మిస్తున్నారు. బాక్సింగ్ బ్యాక్ డ్రాప్ లో రూపొందిన ఈ చిత్రం విడుదలకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ – ఫస్ట్ సింగిల్ తో పాటు ప్రధాన పాత్రలను పరియం చేస్తూ విడుదల చేస్తోన్న పోస్టర్స్ ఆసక్తిని పెంచుతున్నాయి. ఈ క్రమంలో తాజాగా టీజర్ ను చిత్ర బృందం రిలీజ్ చేసింది.మెగా ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న 'గని' టీజర్ కు మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ వాయిస్ ఓవర్ అందించారు. 'ప్రతి ఒక్కరి కథలో కష్టాలు కన్నీళ్లు ఉంటాయి.. కోరికలు ఉంటాయి కోపాలు ఉంటాయి.. కలబడితే కొడవలు ఉంటాయి.. అలానే ఇక్కడ ఉన్న ప్రతి ఒక్కరికి ఛాంపియన్ అవ్వాలనే ఆశ ఉంటుంది. కానీ విజేతగా నిలిచేది ఒక్కడే. ఆ ఒక్కడు నువ్వే ఎందుకు అవ్వాలి.. వై యూ?' అని చరణ్ చెప్పే డైలాగ్ తో ఈ టీజర్ మొత్తాన్ని చూపించారు.ఇందులో హై వోల్టేజ్ యాక్షన్ తో పాటుగా లవ్ – ఎమోషన్స్ కూడా ఉన్నాయని అర్థం అవుతోంది. వరుణ్ తేజ్ ఈ చిత్రంలో ప్రొఫెషనల్ బాక్సర్ గా కనిపించడానికి ఎంతలా కృషి చేసాడో 'గని' టీజర్ లో తెలుస్తోంది. వరుణ్ సరసన బాలీవుడ్ బ్యూటీ సైఈ మంజ్రేకర్ హీరోయిన్ గా నటిస్తోంది. ఉపేంద్ర – సునీల్ శెట్టి – జగపతిబాబు – నదియా – నరేష్ – తనికెళ్ళ భరణి – నవీన్ చంద్ర కీలక పాత్రల్లో కనిపిస్తున్నారు.'గని' చిత్రానికి హాలీవుడ్ స్టంట్ మాస్టర్ లార్నెల్ స్టోవల్ మరియు దిలీప్ సుబ్బరాయన్ కంపోజ్ చేసిన యాక్షన్ కొరియోగ్రఫీ హైలైట్ అని చెప్పాలి. 'ఆట ఆడినా ఓడినా రికార్డ్స్ లో ఉంటావ్.. కానీ గెలిస్తే మాత్రం చరిత్రలో ఉంటావ్' అని చెర్రీ వాయిస్ తో వచ్చిన డైలాగ్ ఆకట్టుకుంటోంది. అబ్బూరి రవి ఇందులో డైలాగ్స్ రాశారు. దీనికి ఎస్ఎస్ థమన్ సమకూర్చిన బ్యాగ్రౌండ్ స్కోర్ సినిమాటోగ్రాఫర్ జార్జ్ సి.విలియమ్స్ విజువల్స్ ప్రధాన ఆకర్షణగా నిలిచాయి.అల్లు అరవింద్ సమర్పిస్తున్న ఈ సినిమాని రెనసాన్స్ పిక్చర్స్ మరియు అల్లు బాబీ కంపెనీ సంస్థలు నిర్మిస్తున్నాయి. రవీందర్ ఆర్ట్ డైరెక్టర్ గా.. మార్తాండ్ కె. వెంకటేష్ ఎడిటర్ గా వర్క్ చేశారు. 'ఫైట్ విత్ ప్యాషన్.. విన్ విత్ ఎమోషన్స్' అనే క్యాప్షన్ తో వచ్చిన "గని" టీజర్ ప్రేక్షకులను విశేషంగా అలరిస్తోంది. తమ్ముడు వరుణ్ కు అన్న చరణ్ మాట సాయం చేయడంతో అంచనాలు పెరిగిపోయాయి. మరి వరుణ్ కెరీర్ ను ఈ సినిమా ఎలాంటి మలుపు తిప్పుతుందో చూడాలి.ఇదిలావుండగా ఇప్పటి వరకు 'గని' చిత్రాన్ని డిసెంబర్ 3న థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ చెబుతూ వచ్చారు. అయితే వచ్చే నెల 2న 'అఖండ' వస్తున్నట్లు అనౌన్స్ చేయడంతో.. వరుణ్ తేజ్ చిత్రాన్ని ముందుకు జరిపారు. క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 24న ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు నిర్మాతలు తాజాగా ప్రకటించారు. దీంతో నాని 'శ్యామ్ సింగ రాయ్' తో మెగా హీరోకి మధ్య క్లాష్ అనివార్యమైంది.

# రోహిత్ శర్మ కెప్టెన్సీ పర్‌ఫెక్ట్‌గా ఉంటుంది.. కానీ ఆ తప్పు చేస్తాడని అనుకోలేదు!



న్యూజిలాండ్‌తో మ్యాచ్ సందర్భంగా టీమిండియా తరఫున అరంగేట్రం చేశాడు వెంకటేశ్ అయ్యర్. కెప్టెన్ రోహిత్ శర్మ చేతుల మీదుగా క్యాప్ అందుకున్నాడు. అయితే, తుదిజట్టులోకి ఆల్‌రౌండర్‌గా ఎంపికైన అయ్యర్‌కు బౌలింగ్ చేసే అవకాశం మాత్రం రాలేదు. ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ క్రికెటర్, వ్యాఖ్యాత ఆకాశ్ చోప్రా రోహిత్ శర్మ కెప్టెన్సీ గురించి కీలక వ్యాఖ్యలు చేశాడు.తన యూట్యూబ్ చానెల్ వేదికగా మాట్లాడుతూ... "ఫాస్ట్‌బౌలింగ్ ఆల్‌రౌండర్‌గా వెంకటేశ్ అయ్యర్‌ను జట్టులోకి తీసుకున్నామన్న

### నిజానికి రోహిత్ కెప్టెన్సీ పర్ఫెక్ట్‌గా ఉంటుంది... కానీ..

టీమిండియా అతడిని ఆరోస్థానంలో ఆడించింది. కానీ.. తనకు బౌలింగ్ చేసే అవకాశం మాత్రం ఇవ్వలేదు. నిజానికి రోహిత్ కెప్టెన్సీ పర్ఫెక్ట్‌గా ఉంటుంది. అలాంటి తన నుంచి ఇలాంటి అరుదైన తప్పిదాన్ని ఊహించలేదు. నిజంగా తను నన్ను ఆశ్చర్యపరిచాడు" అని ఆకాశ్ చోప్రా చెప్పుకొచ్చాడు."టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుని... ఫస్టాఫ్‌లో వాళ్లు పరుగులు తీయడానికి ఇబ్బంది పడుతున్నప్పుడు.. కచ్చితంగా తన(వెంకటేశ్ అయ్యర్) చేతికి బంతిని ఇవ్వాల్సింది. కనీసం ఒకటి లేదంటే రెండు ఓవర్లు వేయించాల్సింది. ఎందుకంటే అప్పటికే చహర్, సిరాజ్ కాస్త ఇబ్బంది పడుతున్నారు'' అని ఆకాశ్ చోప్రా వివరించాడు. ఇక భువనేశ్వర్ కుమార్ ఫామ్‌లోకి రావడం సంతోషంగా ఉందన్న ఆకాశ్ చోప్రా.. పాత, కొత్త బంతులతో తను రాణించాడని ప్రశంసించాడు.అశ్విన్, భువీ వంటి అనుభవజ్ఞులు కేవలం 47 పరుగులు ఇచ్చి నాలుగు వికెట్లు పడగొట్టడం సంతోషంగా ఉందన్నాడు. కాగా జైపూర్ వేదికగా జరిగిన తొలి టీ20లో భారత్ ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించిన సంగతి తెలిసిందే. 62 పరుగులతో రాణించిన సూర్యకుమార్ యాదవ్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. ఇక బౌలర్లలో భువీకి 2, దీపక్ చహర్‌కు ఒకటి, సిరాజ్‌కు ఒకటి, అశ్విన్ 2 వికెట్లు తమ ఖాతాలో వేసుకున్నారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190